ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
20 నవంబర్, 2011



Entered

సాహసమే సాక్షిగా...

2011 హ్యాపీ బర్త్‌డే

(2011 నవంబర్ 20 నుంచి
2011 నవంబర్ 26 వరకు)

పి. భావేష్
6సం॥, నవంబర్-23
లావణ్య-శేఖర్‌బాబు
మియాపూర్-హైదరాబాద్

అమ్ములు
3సం॥, నవంబర్-2008
నిర్మల-జంగారెడ్డి
ఇబ్రహీంపట్నం-రంగారెడ్డి



జి.అజయ్ (చింటు)
5సం॥, నవంబర్-2006
సుమిత్ర-రమణ
విశాఖపట్నం

పి. దుర్గా శశ్విత
7సం॥, నవంబర్-22
మాధవి-రామారావు
నాగులపాడు-ప్రకాశం

డి. చైతన్యకుమార్
2సం॥, నవంబర్-2009
నాగజ్యోతి-రాఘవులు
రాజంపేట-కడప

కె.రావుల్
6సం॥, నవంబర్-2005
జీవిత-శ్రీనివాసరావు
సుల్లూరుపేట-నెల్లూరు

ఎ. క్రాంతికుమార్
నవంబర్-20
సుభాషిణి-వీరశేఖర్
గిద్దలూరు-ప్రకాశం

ఎ. శ్రీనిజ
4సం॥, నవంబర్-25
యశోద-వెంకటస్వామి
గద్వాల్-మ॥నగర్

వి. కళ్యాణి
2సం॥, నవంబర్-2009
గీత-మునిస్వామి
గొందిపర్ల-కర్నూలు

పి. తేజశ్విని
నవంబర్
అలేఖ్య-సుబ్రమణ్యం
తిరుపతి

యు. వీరార్జున్
నవంబర్-23
వెంకమ్మ-లక్ష్మణస్వామి
కర్నూలు

కె.కార్తీక్
నవంబర్-24
లావణ్య-రాము
నిజామాబాద్

శృతివేణి
నవంబర్
పార్వతీదేవి-సురేష్‌కుమార్
కాకినాడ

ఎం. అనన్య
నవంబర్
వీణ-చెన్నకేశవరెడ్డి
ఎలిమినేడు-రంగారెడ్డి

కె. హర్షిత
నవంబర్
రజిత-సంతోష్
నిజామాబాద్

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! మీ బాబు-పాప పేరు, పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు, తల్లిదండ్రుల వివరాలు రాసి అన్నట్టు కలర్ ఫొటో జత చేయడం మరువకండి. అయితే మీ చిన్నారి ఫొటో వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500020
email- venkateshcartoon@gmail.com

మనలో మాట

ఇనుప రెక్కల డేగ

అనగనగా ఒక గద్ద.

ఎర్ర చారలు, నీలం రంగూ, తెల్ల చుక్కలూ ఒంటి నిండా పులుముకున్న గద్ద.

అది ప్రపంచం మొత్తానికి తానే పోలీసునని అనుకుంటుంది. తాను చెప్పిందే చట్టం.... చేసిందే న్యాయం అని భావిస్తుంది. తనకు సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకుంటుంది. వద్దు వద్దని మొత్తుకున్నా- ఎక్కడైనా వాలిపోతుంది. 'ప్రపంచాన్ని రక్షించే' బాధ్యతను తనకు తానే తలకెత్తుకుంటుంది.

అవసరం అనుకుంటే విషసర్పాలను కంటుంది.

ఇష్టం లేకపోతే నిర్దాక్షిణ్యంగా వేటాడి తింటుంది.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాల గురించి నీతులు చెబుతుంది.

మానవహక్కుల గురించి- గద్ద రాబందై కూస్తుంది, పహారా కాస్తుంది..!

కానీ, తన ఇంటికొచ్చే ఎలాంటి పెద్ద మనుషులైనా అనుమానించి, అవమానిస్తుంది.

బట్టలు తొలగించి, బూట్లు విప్పించి, సర్వాంగ తనిఖీలు చేస్తుంది...

తాను మాత్రం అంగరంగ వైభవంగా, సర్వశోభిత స్వాగతాల మధ్య దేశాల్లో షికార్లు చేస్తుంది. పరిస్థితి ప్రతికూలంగా వుంటే ఎవరికీ తెలియకుండా ఆదేశంలో వాలిపోతుంది.

'నా దారే రహదారి... సర్వోన్నత సుఖదారి' అని అనుకుంటుంది. అందరూ అటే నడవాలని హూంకరిస్తుంది. వేరే దారి ఉందని ఎవరన్నా అన్నా- రాతి కళ్లు చిట్లించి, ఇనుప రెక్కలు విదిలిస్తుంది.

... అలాంటి పోలీసు గద్ద నట్టింట్లో ఇప్పుడు దావానలం మొదలైంది.

పూలదారి కాస్త ముళ్లదారి అయిపోయింది.

కట్టిన కోటలూ, పెట్టిన పుట్టలూ ఫెటీల్మని కూలిపోతున్నాయి. హాహాకారాలు మిన్నంటుతున్నాయి. నినాదాలు మార్మోగుతున్నాయి. 'పెరటితోటల్లో' ఉద్యమాలు నిప్పులు చిమ్ముతూ ధగద్ధయమానంగా పైకి లేస్తున్నాయి. అందరికీ సుద్దులు చెప్పే గద్ద ఇప్పుడు చిక్కుల్లో పడింది. దాని భవిష్యత్తు చిత్రపటం సంక్షోభంలో పడింది.

... ఇప్పుడు మనం ఆ గద్దకు చెప్పాలి :

" గద్దా.. గద్దా... ఊరందరినీ తనిఖీ చేసే బదులు నిన్ను నువ్వు చెక్ చేసుకో. నీ ఇంటికి నువ్వు పహారా కాచుకో. నీ మంటలు నువ్వు చల్లార్చుకో. తలకెక్కిన అహంకారం, ఆధిపత్యం దించుకో. తగ్గించుకో. అంటుకున్న మంటలు ఆరేవి కావని, 'కొత్త కాంతి'కి సంకేతాలని తెలుసుకో. మర్యాదా మన్నన నేర్చుకొని- మామూలుగా మసలడం తెలుసుకో...!!! " ★

ఈ సంచికలో....

టపా	...	2
ఎవరి గోల వారిదే	...	3
కవిత్వమ్	...	4
రుచి	...	6
కొత్తపుస్తకాలు	...	12
నవ్వుల్ పువ్వుల్	...	13
అట్టమీది కథ	...	14
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

కథ 8

దిద్దుబాటు

ఈ పేజ్ ... 10

విజ్ఞాన సముపార్జనకు ఈ - లెర్నింగ్

తెలుసుకుందామా ... 18

మూగరోదన

వికాసం ... 20

కల్తీ కబుర్లు





సుందర జలపాతాలు

ఉరకలు వేసే జలపాతాలు శీర్షిక అలరించింది. మన దేశంలో కర్ణాటక జిల్లా జలపాతాలకు, ఎత్తైన కొండలకు ప్రసిద్ధి. అక్కడి ప్రకృతి బహు సుందరంగా ఉంటుంది. రకరకాల జలపాతాల గురించి తెలిపినందుకు ధన్యవాదాలు.

నూతి నారాయణరావు,
హైదరాబాద్.

ఆకట్టుకున్న కవర్ స్టోరీలు

కవర్ స్టోరీ 'డిజిటల్ హల్‌చల్' ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాం. ఎలక్ట్రానిక్ మీడియా ఎంత ప్రాచుర్యం పొందినా, వేగం పుంజుకున్నా ప్రింట్ మీడియా అవసరం ప్రజలకు చాలా ఉంది. ప్రజలకు ముందుగా అందుబాటులోకి వచ్చింది, చేరువైంది వార్తా పత్రికలే. సమాచార విస్ఫోటనం సాగుతున్న ఈ రోజుల్లో ప్రజలు అన్ని రకాల మీడియాలనూ ఉపయోగిస్తున్నారు. కానీ ఎక్కువ ఆదరణ పొందింది మాత్రం వార్తా పత్రికలే. వ్యాస రచయితకు అభినందనలు. అలాగే గత వారం 'అట్టమీది కథ' వాల్‌స్ట్రీట్ పోరు బాగుంది. ఈ పోరాటం ప్రపంచంలో చాలా దేశాలకు వ్యాపించింది. ఈ వ్యాసం ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాం. జానపద నిధి జాలాది వ్యాసం బాగుంది. పల్లెటూరి భాషలో పల్లవించిన కవి ఆయన. ప్రభుత్వం, సినీ పరిశ్రమ ఆయన్ని సరిగా గుర్తించలేదేమో అనిపిస్తుంది.

టి. శ్రీరామమూర్తి, విశాఖ.

ఆసక్తి పెరిగింది

ఉద్యమాలపై జనంలో ఆసక్తి పెరిగింది. ప్రభుత్వ నిరంకుశ ధోరణులను ఎదిరించడం చాలా ముఖ్యం. 'కలప కళ' కళకళలాడుతోంది. భారతీయ సాంకేతిక సామర్థ్యానికి పక్షవాత కదలికలు చిన్న ఉదాహరణ మాత్రమే. కర్ణాటక జలపాతాలు మనోవికాసాన్ని కలిగిస్తాయనడంలో సందేహం లేదు. మూఢనమ్మకాల మీద వచ్చిన కథ 'అంత్ర మహిమ' కథ బాగుంది. ఎంతమంది బాబాలు, స్వాములు జనాన్ని మూఢనమ్మకాల పేరుతో మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారో లెక్కలేదు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

గుర్తుకొచ్చింది

ఈ వారం ఆదివారం అనుబంధం చాలా బాగుంది. ఆరోగ్యాన్నిచ్చే 'విటమిన్ల విశేషాలు' అందరికీ ఉపయోగపడతాయి. 'ఏడు చేపల కథ' చాలా రోజుల తర్వాత గుర్తుచేశారు. చిన్న కథ 'అంత్ర మహిమ', 'ఓ వెంకటేష్ కథ' రెండూ సందేశాన్నిచ్చేలా వున్నాయి. 'అట్టమీది కథ' డిజిటల్ హల్ చల్ అలరించింది. 'వన్‌డర్‌డే' కోసం ఎదురు చూశాం. ఉరకలు వేసే జలపాతాలు ఆహ్లాదపరిచాయి. 'రుచి' వంటకాలు ఇంట్లో ప్రయత్నించాం.

ఆర్. విజయకాంత్, బాపట్ల.

సందేశాత్మక కథ

అట్టమీది కథ 'డిజిటల్ హల్‌చల్' భద్రపరుచుకోవాలన్నంతగా ఆకట్టుకుంది. 'కలపకళ' చిత్రాలు అబ్బురపరిచాయి. 'ఓ వెంకటేష్ కథ' లాంటి సందేశాత్మక కథ అందించిన వనజకు అభినందనలు. 'తెలుసుకుందామా'లో పక్షవాత రోగులకు కృత్రిమ హస్తాల కదలిక... అంశం చదివాం. దీన్ని భారతీయ విద్యార్థుల సాంకేతిక సామర్థ్యానికి మరో నిదర్శనంగా పేర్కొనవచ్చు. 'చూద్దామా'లో కెప్పజోగ జలపాతాలు అలరించాయి. 'వన్‌డర్‌డే' కేవలం వన్‌డే. అంతేకానీ ఆ రోజేదో అద్భుతమైనదనుకుంటే అది వృధా ప్రయాసే అవుతుంది. ఔత్సాహిక పాఠకులకు 'మానవవిజయం' పుస్తకం స్ఫూర్తినిస్తుందనడంలో సందేహం లేదు. 'వికాసం' ద్వారా విటమిన్లపై సరైన అవగాహన కలిగింది. ఇవి కూడా వైద్యుని పర్యవేక్షణలోనే ఉపయోగించాలని తెలుసుకున్నాం. 'మనలోమాట'లో చెప్పినట్లు ఐకమత్యం అవసరమైనప్పుడే కాకుండా ఎల్లవేళలా ఉండాలి.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
శ్రీకాకుళం.

విలువలు ముఖ్యం

ఈ వారం అట్టమీది కథ బాగుంది. ఈనాడు కంప్యూటర్ అంతర్జాతీయంగా అందరూ వాడే వస్తువైంది. గ్యాస్ బుకింగ్ దగ్గర్నుండి చాలా పనులు ఆన్‌లైన్ ద్వారానే చేస్తున్నారు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నా పెద్దా అందరూ కంప్యూటర్ మీదనే ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. కంప్యూటర్/మొబైల్. టెక్నాలజీ మీదనే ఎక్కువశాతం ఆధారపడుతోంది. 'డ్రైవరన్నా నమస్తే' కవిత బాగుంది. 'ఎవరిగోల వారిదే' ద్వారా ముఖేష్ అంబానీ ఇంటి విషయాలు తెలియజేశారు. 'ఓ వెంకటేష్ కథ' అందించిన వనజ, పక్షవాత చికిత్స వివరాలు తెలిపిన డా॥వి.ఎమ్.రమణకు అభినందనలు. 'బాల నేస్తాలు'లో అమ్మాయి బొమ్మలో ముసలమ్మ ప్రత్యక్షమవడం గమ్మత్తుగా ఉంది. అలాగే 'ఎలా పంచాలి?, తమాషా ప్రశ్నలు' బాగున్నాయి. చివరి పేజీ 'కష్టార్జితం' కథ బాగుంది. అలాంటి మీనాక్షమ్మలు ఊరికొకరుంటారు. అయితే కష్టం, నిజాయితీ విలువ తెలియజేసే ఇలాంటి కథలు పిల్లలకు అందించడం చాలా అవసరం. 'కలప కళ' అద్భుతాలు చాలా బాగున్నాయి.

అనుపోజు సంతోషినాగరాజు,
విజయనగరం.



పెట్రోలు 32...
మంచినీళ్లు 382 రూపాయలు

నాలుగాకులు ఎక్కువ చదువుకున్నావ్, నాలుగూళ్లు తిరుగుతావు, నలుగురితో మాట్లాడతావు గనుక మాకంటే నాలుగు విషయాలు ఎక్కువ తెలిసి ఉండవచ్చు. అంతమాత్రాన మరీ మమ్మల్ని అంత తెలివి తక్కువ వారి మాదిరి జమ కట్టొద్దు. ఏదో అనుకుంటాంగానీ పెట్రోలు కంటే ఎక్కడైనా నీళ్ల రేట్లు ఎక్కువుంటాయా? అనే ప్రమాదం ఉంది కనుకే ముందే చెబుతున్నా. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అనే గల్ఫ్ దేశం గురించి వినే ఉంటారు కదా. అక్కడ పెట్రోలు రేటు లీటరు రు.23.45 ఉంటే లీటరు మంచినీటి ధర రు.382ట. పెద్ద పెద్ద హోటళ్లలో ఇంతింత ఛార్జీలు వసూలు చేయటం అక్రమం అని మొత్తుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదట. ఎందుకంటే 'స్థానిక' నీటి మీద మాత్రమే మాకు నియంత్రణ ఉంటుంది గాని 'దిగుమతి' చేసుకున్న వాటిపై ఎలాంటి అధికారం లేదని 'చేతులెత్తేసింది.' అసలు ధరకంటే వంద శాతమో, రెండువందల శాతమో అంటే ఫరవాలేదు మరీ రెండువేల శాతం ఎక్కువా అని వినియోగదారులు 'పర్సులను' తడుముకుంటున్నారు. స్థానిక నీటిని విక్రయించటం మా హోటల్ హోదాకు అవమానకరం. అందువలన దిగుమతి చేసుకున్న నీటినే సరఫరా చేస్తాం అంటున్నారు యజమానులు. నీటి సీసా మీద స్థానిక నీటి ధర 1.5 దిర్హామ్ ఉంటుంది (ఒక దిర్హామ్ 13.65 రూపాయలకు సమానం). దానిని 18 దిర్హామ్‌లకు అమ్ముతారు. అదే దిగుమతి చేసుకుంటే సగటున 28 దిర్హామ్‌లు వసూలు చేస్తారు. చుట్టూ సముద్రం ఉన్నా మంచినీరు దొరక్క చావటం అంటే ఇదేనా? పెట్రోలు అంతర్జాతీయ ధరలకు సమంగా అమ్మాలన్న అంతర్జాతీయ డబ్బు జలగల డిమాండ్ మేరకు గల్ఫ్ దేశాలలో కూడా పెట్రోలు ధరలను పెంచుతున్నారు. ఆ మేరకు పెంచిన తరువాతే యుఎఇలో పెట్రోలు లీటరు రు.23కు చేరింది. అయినా తమకు నష్టాలు వస్తున్నాయని ఎమిరేట్స్ నేషనల్ ఆయిల్ కంపెనీ చెబుతోంది. బండబడా వాళ్ల ఆయిల్‌ను కూడా వాళ్లు చౌకగా కొనుక్కోలేరన్నమాట. అవున్లే మరి బావులన్నింటినీ అమెరికా, బ్రిటన్ కంపెనీలు ఆక్రమించుకొన్న తరువాత ధర వారు చెప్పినంతే ఉంటుంది కదా!

అన్నా హజారే బందీగా ఉన్నారా?

తన ఇంటర్నెట్ బ్లాగులో అన్నాహజారే 'దుష్ట చతుష్టయం' గురించి రాసినప్పుడు పాలకపక్షంలోని 'ఆ నలుగురూ' ఎవరబ్బా అని అనేక మంది బుర్ర బద్దలు కొట్టుకున్నారు. సినిమా రంగంలో ఘోస్ట్ రచయితలు (అజ్ఞాత) అని కొందరుంటారు. పేరు మోసిన రచయితలు అలాంటివారికి పని అప్పగించి రాయిస్తారు. అలాగే అన్నా హజారే కూడా తన అభిప్రాయాలను బ్లాగులో రాసేందుకు రాజు పరులేకర్ అనే టీవీ యాంకర్, రాజకీయ విశ్లేషకుడిని పెట్టుకున్నాడు. అతను 'ఓపెన్' అనే పత్రికకు ఒక ఇంటర్వ్యూ ఇస్తూ 'అన్నా హజారే' పేర్కొన్న దుష్ట చతుష్టం ఎవరో కాదు అరవింద్ కేజ్రీవాల్, కిరణ్‌బేడీ, ప్రశాంత భూషణ్ అని చెప్పాడు. అన్నా బ్రాండ్‌ను 'ఉపయోగించుకోవటం' తప్ప అసలు అన్నా హజారే అన్నా కూడా వారికి ఎలాంటి గౌరవం లేదన్నాడు. అవినీతికి వ్యతిరేకంగా జనంలో ఉన్న మనోభావాలను ఈ ముఠా తమ స్వంత ఆర్థిక ప్రయోజనాలకు, పేరు ప్రతిష్టలకు ఉపయోగించుకొంటోందన్నాడు. వసూలు చేసిన భారీ మొత్తాలు కేజ్రీవాల్ వద్ద ఉండటంతో అన్నా కూడా వారిని ఏమీ అనలేక వారితోనే ఉంటున్నారని, వారి చేతిలో బందీ అయ్యాడని పేర్కొన్నాడు. తాను ప్రయాణించటానికి టాయిలెట్, పడక ఉన్న వాన్ కావాలని అన్నాహజారే అడిగితే ఆయన వయస్సును కూడా చూడకుండా అవన్నీ ఎందుకు సాధారణ వాహనంలో ప్రయాణించి రాత్రుళ్లు దేవాలయాల్లో నిదుర పొమ్మని, సత్రాల్లో భోజనం చేయాలని కిరణ్ బేడీ సలహా ఇచ్చినట్లు పరులేకర్ తెలిపాడు. ఇంతకీ ఈ పరులేకర్‌కు అన్నాహజారేకు ఎందుకు చెడిందనుకున్నారు. కాళిదాసు కవిత్వంతో పాటు తన పైత్యం కూడా జోడించాడన్నట్లు నేను చెప్పింది రాయటం గాకుండా, నాతో సంప్రదించకుండానే తన బృందాన్ని (కోర్‌కమిటీని) పునర్వ్యవస్థీకరించనున్నట్లు తన పేరుతో పరులేకర్ రాశాడని అందుకే అసలు తన బ్లాగ్‌నే మూసివేసినట్లు హజారే చెబుతున్నారు.

ఇప్పుడు సిఇఒలకు పెద్ద పీట

మన దేశంలో సౌందర్యసాధనాల మార్కెట్లో తమ ఉత్పత్తులను భారీ ఎత్తున విక్రయించుకోవాలంటే వాటికి ప్రచారకర్తలు కావాలి. అందుకే అనేక మంది మన యువతులను సుందరాంగులుగా అంతర్జాతీయ పోటీల్లో తెరవెనుక ఉన్న కంపెనీలు ఎంపిక చేసి వారి ద్వారా తమ పనికానిచ్చుకున్నాయి. అవసరం తీరింది కనుక ఇతర దేశాలకు కిరీటాలు పెడుతున్నారు. ఇప్పుడు భారతీయులను అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలు తమ కంపెనీల సిఇఓలుగా నియమిస్తున్నాయి. మన దేశపు ఎగుమతుల గురించి టైమ్ పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. 'గాలి' ఇనుప ఖనిజం, దుస్తులు, లేదా ఐటి గురించి గాక సిఇఓల గురించి పేర్కొన్నది. అలాంటి వారిలో విక్రమ్ పండిట్, అన్షుజైన్, ఇంద్రా నూయీ, అజయ్ బంగా, హరీష్ మన్వానీ వున్నారు. త్వరలో వారెన్ బఫెట్ వారసుడిగా అజిత్ జైన్ అనే భారతీయుడు రాబోతున్నాడట. ముంబై గ్రాండ్ హయత్ హోటల్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్ సమావేశం జరిగింది. ఆ సందర్భంగా ఈ అంశంపై జరిగిన చర్చలో ఐదు ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. ఒకటి. వివిధ సంస్కృతుల వాతావరణంలో పనిచేయటానికి భారతీయులు ఇమిడిపోవటం సులభం, భాష కూడా అడ్డంకి కాదు. కాథలిక్ నన్స్, బౌద్ధ భిక్షువుల తరువాత తెలివి తేటలున్న భారత సిఇఓలు ఎక్కడైనా పని చేయగలరట. మన దేశంలోని అధికార యంత్రాంగం, అది కల్పించే అడ్డంకులను అధిగమించటంలో వచ్చిన అనుభవం ఇతర దేశాలవారికి అంతగా లేదట. అంటే 'తివిరి ఇసుమున తైలంబు కూడా తీయగలరట'. తక్కువ ప్రతిఫలం తీసుకోవటంతో పాటు తక్కువ పెట్టుబడితో సంస్థలను విస్తరించటంలో దేశీయ అనుభవం ఎక్కువగా ఉంటుందట. పెట్టిన పెట్టుబడిపై లాభాలు సంపాదించటంలో దిట్టలుగా అనుభవం ఉండటం. అవసరమైతే బెల్ కొట్టుకొని తామే ఎస్ సార్ అనుకొని అన్ని పనులను, వ్యాపారాలను మొత్తంగా పర్యవేక్షించే సవ్యసాచులుగా, అన్నింటికి మించి నమ్మిన బంట్లుగా ఉండటం విదేశీ యజమానులను ఎంతగానో ఆకర్షిస్తున్నదట.

- ఎం.కోటేశ్వరరావు

కవిత్వమ్

భీతావహం!



ఈడొచ్చిన ఆడపిల్లలు
వీధుల్లో నడవాలంటే భయం!
రేయింబవళ్లు భీభత్సం
సృష్టించే దొంగలతో భయం!
ఉగ్రవాదులు ప్రాణాలతో
పట్టుబడినా ఉరితీయాలంటే భయం!
పైవారి ఆర్డర్స్ లేకుండా
లాఠీఛార్జ్ చేయాలంటే భయం!
జైళ్లలో నేరస్తుల
విచ్చలవిడి వీరంగాలతో
అనుక్షణం భయం!
ఎస్కార్టు... గన్‌మెన్లు వున్నా
ముందస్తు జాగ్రత్తలెన్ని తీసుకున్నా
నక్సల్స్ ఆకస్మిక
దాడులతో భయం!
కూంబింగ్ జరపాలన్నా
మందు పాతరలతో భయం!
స్కూళ్లలో కీచక టీచర్లంటేనే
ఆడపిల్లలకు అమిత భయం!
ప్రమోన్మాదుల 'యాసిడ్'
దాడులతో మహిళలకు
వళ్లుగగుర్పొడిచేటంత భయం!
భయం 'బూచి' కంటికి
కునుకులేకుండా చేస్తోంది!
భయమనే పాము పడగ నీడలో
ఎన్నాళ్లని బ్రతుకీడ్చగలం?
భయాలను పారద్రోలి
అభయమిచ్చేవారే కరువైనారు!
భయాన్ని తరిమి కొట్టలేని
అశక్తులమౌతున్నాం మనం!
భయంకరమైన
భయం సైరన్ మోతలు
గుండెలను పిండేస్తున్నాయ్!
అన్యాయాలకు
అకాల మృత్యువాతకు
అడ్డుకట్ట వేయలేమా?
భయాలను తుదముట్టించలేమా?
భయం గుప్పిట్లో
ఊగిసలాట అనివార్యమా?
తరుణోపాయం
కానరాకున్నదా??
అయిన మన గతింతే!!

- యస్.వివేకానంద

మధ్య తరగతి చిత్రాలు



నిద్రమత్తులోనే
సమస్యల తోరణాలు
సూర్యోదయాన
వంటపాత్రల అలజడులు
స్కూల్ బ్యాగుల పదనిసలు
అయ్య అవ్వలు దగ్గుదమ్ములతో పలకరింపులు
అర్థాకలి భోజనంతో హడావిడిగా
ఆఫీస్‌లో చేరి పనిలో మునిగితే
మాపటి వేళ
అధికారుల రుసరుసలు
బ్రతుకుజీవుడా అంటూ
మౌనాంగీకారం తెలిపి
సాయంకాలం ఇంటిదారి పడితే
స్నేహితులు ఎదురేగి
విందు వినోదాలకు పట్టుకెళ్లి
అర్ధరాత్రి ఇంటికి చేర్చిరి
ఇంట్లో ఆలి అలిగి అలకపాన్పు ఏసి
మూలుగుతూ అయ్య మూడు జాముకు నిదురోయె
స్కూలు ఫీజులంటూ బిడ్డ కలువరించవట్టే
ఎలా బతకాలంటూ రాత్రంతా జాగరణాయే
ఇవే మన మధ్య తరగతి బతుకు చిత్రాలు
హరివిల్లుల జగత్తులో బాధల సంకెళ్లు మనవి
చావలేక బతకలేక
జట్కాబండి బంధం మధ్యతరగతి

- ఉండ్రాల రాజేశం

గుర్తుకొస్తున్నారు



బువ్వ తింటున్నప్పడల్లా
భూమి గుర్తుకొస్తుంటుంది
పొలంలోని నాలుగు గిలకల
మోట బావిలా మొహం పాలిపోయి
కండ్లల్లో నీళ్లు ఎండిపోయిన
మా ఊరి రైతులు గుర్తుకొస్తున్నారు!
నెర్రలు బారిన మాగాణి భూముల్లో
గింజలేరుకుంటున్న పక్షుల్లా
తిండికోసం వెదుక్కుంటూ
ప్రభుత్వ పథకాల కోసం
పాదాలు అరిగేలా తిరుగుతున్న
రైతన్నలు గుర్తుకొస్తున్నారు!
అయిటి పూనినప్పుడు
ఆశగ దుక్కులు దున్నుకొని
ఎగజల్లే విత్తు విత్తులో
కొత్త ఆశలు మొలుస్తాయని
ఎదురు చూసిన కూలి రైతుల్లో
అనగారిన దుఃఖపుచారలు
ఆత్మహత్యల దృశ్యాలు గుర్తుకొస్తున్నాయి!
పలకరించే ప్రభుత్వాలు
పది కాలాలపాటు కాపాడుకుంటూ
వీరావేశ ఉపన్యాసాలు వినిపిస్తుంటే
జోలపాటల ఓదార్పులు వింటూ...
ఓటును ఆయుధంగా నూరుతున్న
రైతు కార్మిక కర్షకులు గుర్తుకొస్తున్నారు!!

- రావుల పుల్లాచారి

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...
ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...
సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

కూపన్ పంపండి లేదా SMS పంపండి.

CHENNAI: 0-9789099589

పై సెల్‌ఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరిపేరు, ఫోన్ నెం., పిన్‌కోడ్‌లతో సహా వివరంగా మీ అడ్రసును SMS చేయండి. మా సెల్‌ఫోన్ 24 గంటలూ కంప్యూటర్‌కు లింక్ చేయబడి ఉంటుంది. మీ అడ్రసు ఆటోమేటిక్‌గా కంప్యూటర్ రిసీవ్ చేసుకుంటుందని తెలుసుకోగలరు. కోర్సు ఫీజు రూ.1000/-లు. ఇది 5 నెలల కోర్సు. రోజూ ఒక గంట చదివితే చాలు. ఈ కోర్సులో 10 పుస్తకాలు, 1 CD ఉంటాయి. మీకు ఏమయినా సందేహాలు ఉంటే, లెటరు వ్రాసి తెలుసుకోవచ్చు. 10 రోజులలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి కోర్సు మెటీరియల్ పొందవచ్చును. SMS పంపడానికి అవకాశం లేనివారు ఈ ప్రకటనలో ఉన్న కూపన్‌ను పూర్తిచేసి పంపండి.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE ™

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్సు వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

....Pin Code:

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:**Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478.● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625.● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502. **Cell:**98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:**93915 49930. ● **DHONE:**Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

చికెన్ పకోడి

కావలసిన పదార్థాలు

బోన్‌లెస్ చికెన్ - పావు కేజీ
పుదీనా - 1 కట్ట
కొత్తిమీర - 1 కట్ట
పచ్చిమిర్చి - 4
అల్లం - చిన్న ముక్క
వెల్లుల్లి - 6 రెబ్బలు
నిమ్మకాయ - 1
ధనియాల పొడి - 1 స్పూను
గరం మసాలా - 1 స్పూను
పెరుగు - 2 స్పూన్లు
శనగపిండి - అర కప్పు
ఉప్పు - తగినంత
నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేసే విధానం

పుదీన, కొత్తిమీర, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి మిక్సీలో వేసి ముద్ద చేసుకోవాలి. చికెన్‌ను శుభ్రంగా కడిగి అందులో ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు, కారం, పెరుగు, నిమ్మరసం, ముందుగా నూరిపెట్టుకున్న పుదీన, పచ్చిమిర్చి ముద్ద బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గంటసేపు నానబెట్టాలి. తర్వాత అందులో ఒక స్పూను వేడి నూనె, శనగపిండి కలపాలి. కాగిన నూనెలో శనగపిండి కలిపిన చికెన్‌ను పకోడీలా వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీస్తే చాలు. రుచికరమైన వేడి వేడి చికెన్ పకోడీ రెడీ.

ఎగ్ పరోటా కర్రీ

కావలసిన పదార్థాలు

పరోటాలు - 2
జీలకర్ర - 2 స్పూన్లు
ఉప్పు - తగినంత
కారం - 1 స్పూను
గుడ్లు - 2
సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు - అర కప్పు
టమాటా ముక్కలు - అర కప్పు
మిరియాల పొడి - అర టీ స్పూను
ధనియాల పొడి - అర టీ స్పూను
పసుపు - పావు టీ స్పూను
కొత్తిమీర తురుము - 2 టీ స్పూన్లు
నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారు చేసే విధానం

నూనె వేడి చేసి జీలకర్ర, ఉల్లి, టమాటా ముక్కలు దోరగా వేయించాలి. అందులోనే పరోటా ముక్కలూ వేయించాలి. కారం, ఉప్పు, పసుపు, మిరియాల పొడి, ధనియల పొడి కలిపి సన్న సెగమీద ఈ మిశ్రమాన్ని ఉడికించాలి. అందులో కోడిగుడ్ల సొన కలపాలి. గుడ్డు సొన పూర్తిగా ఉడికిన తర్వాత పైన కొత్తిమీర చల్లితే చాలు. ఇష్టమైన వారు దీనిపైన టమాటా సాస్/చిల్లీసాస్ వేసుకోవచ్చు.

జింజర్ ప్రాన్స్

కావలసిన పదార్థాలు

రొయ్యలు - 200 గ్రాములు
ఉల్లిపాయ పేస్ట్ - 1 కప్పు
అల్లం వెల్లుల్లి పేస్ట్ - అర కప్పు
అజినమోటో - 1 టీ స్పూను
ఉప్పు - తగినంత
మిరియాల పొడి - 1 టీ స్పూను
కారం - 2 టీ స్పూన్లు
నూనె - 100 గ్రాములు
టమాటా సాస్ - 1 టీ స్పూను
సోయాసాస్ - 1 టీ స్పూను
కొత్తిమీర తరుగు - 2 టీ స్పూన్లు

తయారు చేసే విధానం

శుభ్రం చేసిన రొయ్యల్ని ఉప్పు కలిపిన వేడినీళ్లలో కొద్దిసేపు ఉడికించాలి. పాన్‌లో నూనె వేడి చేసి ఉల్లి పేస్ట్, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేవరకు వేయించాలి. అందులోనే అజినమోటో, మిరియాల పొడి, కారం, ఉప్పు, టమాటాసాస్, సోయాసాస్, ఉడికించిన రొయ్యలు కలిపి నూనె చిందేవరకు వేయించాలి. చివరిలో కొత్తిమీర తురుము చల్లుకుంటే చాలు. జింజర్ ప్రాన్స్ రెడీ.

పెసరపప్పుతో కొబ్బరి బూరెలు

కావలసిన పదార్థాలు

పెసరపప్పు - ముప్పావు కేజీ
బెల్లం - కేజీ
ఎండు కొబ్బరి - పావు కేజీ
అటుకుల పొడి - పావు కేజీ
యాలకుల పొడి - 1 స్పూను
నూనె - సరిపడా

తయారు చేసే విధానం

పెసరపప్పు వేయించి రవ్వ చేసుకోవాలి. బెల్లం పొడిలో కొద్దిగా నీళ్లుపోసి తీగపాకం పట్టాలి. పాకంలోనే యాలకుల పొడి, నెయ్యి, అటుకుల పొడి, కొబ్బరిపొడి, పెసరపప్పు రవ్వ వేసి ముద్దలా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలు చేసి బూరెల్లా కొద్దిగా వెడల్పుగా వత్తుకోవాలి. వీటిని కాగిన నూనెలో దోరగా వేయించాలి. ఇవి వారం రోజుల పైనే నిల్వ ఉంటాయి.



బటర్ రైస్ ఉండలు

కావలసిన పదార్థాలు

వెన్న - 200 గ్రాములు
యాలకుల పొడి - 2 స్పూన్లు
ఉప్పు - సరిపడా
పంచదార - సరిపడా
బియ్యం పిండి - అర కిలో
నూనె - అర కిలో
నువ్వులు - 100 గ్రాములు

తయారు చేసే విధానం

బియ్యం పిండిలో వెన్న వేసి బాగా కలపాలి. మరుగుతున్న నీటిలో పంచదార, యాలకుల పొడి, ఉప్పు వేయాలి. అందులోనే వెన్న కలిపిన బియ్యం పిండి వేసి వుండలు కట్టకుండా కలుపుతుండాలి. పిండి ఉడికి ముద్దయిన తర్వాత దించి చల్లారనివ్వాలి. దీన్ని చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. వీటిని కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. ఇవి నాలుగైదు రోజులు నిల్వ వుంటాయి.

చికెన్ పకోడి | ఎగ్ పరోటా కర్రీ | జింజర్ ప్రాన్స్ | పెసరపప్పుతో కొబ్బరి బూరెలు | బటర్ రైస్ ఉండలు

మీ ఇంట్లోనే పవర్‌ఫుల్ స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్

ఇంగ్లీష్ కోర్స్ రూ.600/- లకే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1
డివిజన్-2
డివిజన్-3
\+ అడిషనల్ బుక్స్, ఒక డైరీ, ఒక ఆడియో సి.డి. మరియు కోర్స్‌కు ఉపయోగపడే 4 ఇన్ 1 గిఫ్ట్ బుక్స్ (పోకెట్ సైజులో)

ఇవన్నీ రూ.600/-లు

డివిజన్-1 Basic నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది.

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది.

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది.

పూర్తి డబ్బు వాపస్ మనస్ఫూర్తిగా మీకీ కోర్సు నచ్చలేదని అనిపిస్తే, కోర్సు పుస్తకాలు 15 రోజుల్లోపల మాకు తిప్పి పంపండి. మీ డబ్బుని (కేవలం పోస్టు ఖర్చులు మాత్రం మినహాయించి) మీకు ఎమ్.ఓ.చేస్తాం. గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ.

కూపన్ పంపండి లేదా SMS పంపండి.

Phone: 0-99405 70931

పై సెల్‌ఫోన్ నెంబరుకు మీ పేరు, ఇంటి నెం. ఊరిపేరు, పిన్‌కోడ్, ఫోన్ నెం.లతో సహా వివరంగా మీ అడ్రసును SMS చేయండి. పై ఫోన్ నెంబరు 24 గంటలూ కంప్యూటర్‌కు కనెక్ట్ చేయబడి ఉంటుంది. మీరు పంపే ఎస్.ఎమ్.ఎస్. అడ్రసు ఫోన్ నుండి కంప్యూటర్‌కు వెళ్తుంది. మీ అడ్రసు ప్రకారం మేము కోర్సు మెటీరియల్ పంపుతాము. SMS పంపడానికి అవకాశం లేనివారు ఈ ప్రకటనలో ఉన్న కూపన్‌ను పూర్తిచేసి పంపండి.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
No. 17/A, Chari Street, T. Nagar, Chennai - 600 017.

నాకు కోర్సు మెటీరియల్ పంపండి. పోస్ట్‌మేన్‌కి మొత్తం రూ.600/-లు చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

కొన్ని లక్షలాదిమంది విద్యార్థులచేత పూర్తిగా అంగీకరించబడిన అద్భుతమయిన కోర్స్.

దిద్దుబాటు



- గురజాడ వేంకట అప్పారావు

"**త**లుపు! తలుపు!!"

తలుపు తెరవబడలేదు. ఒక నిమిష మతడూరుకొనెను.

గదిలోని గడియారము టింగుమని ఒంటిగంట కొట్టినది.

"ఎంత ఆలస్యము చేస్తిని! బుద్ధి గడ్డి తిన్నది. రేపటినుంచి జాగ్రత్తగా ఉంటాను. యాంటి నాచల్లాపోయి సానిదానిపాట సరదాలో మనసు లగ్నమై పోయినది. ఒక్కపాట సరదాతో కుదురలేదు. మనిషిమీదకూడా సరదా పరిగెత్తుతూంది. లేకుంటే, పోకిరీమనిషివలె పాట ముగిసినదాకా కూర్చోవడమేమిటి? యేదోవక అవకాశము కలుగజేసికొని దానితో నాలుగు మాటలు ఆడడపు ఆసక్తియేమి? ఇదిగో లెంపలు వాయించుకుంటున్నాను. రేపటినుంచి మరి పాటకు వెళ్లను. నిశ్చయం. నిశ్చయం... గట్టిగా పిలిచితే కమలిని లేవగలదు. మెల్లిగా తలుపుతట్టి రాముడిని లేపగల్గితినా చడిలేకుండా పక్కజేరి పెద్దమనిషి వేషము వెయ్యవచ్చును".

గోపాలరావు తలుపు చేతనంటగానే రెక్కవిడబారెను. 'ఆరే యిదేమి!' అనుకుని రెక్క మెల్లిగ తెరవ, నడవలో దీపము లేదు. అంగణముదాటి తన పడకగది తలుపుతీయ, నందును దీపము లేకుండెను. చడిలేక అడుగువేయుచు మంచము దరికిపోయి కమలిని నిద్రించుచుండెనా, మేల్కొని యుండెనాయని కనుగొనయత్నించెనుగాని, యేర్పరిపంలేడయ్యె. అంత జేబునుండి అగ్గిపెట్టె తీసి పుల్ల వెలిగించెను. మంచముపైని కమలిని కానరాలేదు, నిశ్చేష్టుడై చేతినుంచి అగ్గిపుల్ల నేలరాల్చెను. గదినీ, అతని మనస్సును కూడా చీకటి క్రమ్మెను. వెర్రిశంకలును, అంతకు వెర్రిసమాధానములును మనసును పుట్టుచు గిట్టుచు వ్యాకులత కలుగజేసెను. బుద్ధితక్కువకు తనయందో, కానరామికి కమలినియందో, యేర్పరింపరాని కోపావేశమును చీకాకును గలిగెను. నట్టివాకిటికి వచ్చినిలువ చుక్కలకాంతిని దాసిగాని దాసుడుగాని కనబడలేదు. వారికి తగినశిక్ష వురియే యని గోపాలరావు నిశ్చయించెను.

తిరిగి గదిలోనికిపోయి దీపము వెలిగించి గది నలుదెసల పరికించెను. కమలిని కానరాలేదు. వీధిగుమ్మముజేరి తలుపు తెరచిచూడ చుట్టకాల్చుచు తలయెత్తి చుక్కల పరీక్షించుచున్న

ప్రతివారం గురజాడ

గురజాడ 150వ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా గురజాడ రచనలు లేదా ఆయనపై రాసే వ్యాసాలు వారానికొకటి చొప్పున స్నేహలో ఇవ్వబోతున్నాం. ఆరంభంగా 'దిద్దుబాటు' కథను అందిస్తున్నాం. గురజాడ కలం నుంచి జాలువారిన కథలు కొద్దే అయినా తరతరాలు నిలిచిపోయేవి. తొలి తెలుగు ఆధునిక కథగా గుర్తింపు పొందిన 'దిద్దుబాటు' 1910 ఫిబ్రవరిలో 'ఆంధ్రభారతి' పత్రికలో అచ్చయింది. ఈ కథలోని విషయం, ఆ కాలానికి సంబంధించినది. అప్పటి వారి జీవితానికి సంబంధించినది. వ్యభిచారం ఒక వృత్తిగానూ, కులంగానూ వుంటూ వున్న కాలం అది. ఆ వృత్తికి, కులానికి చెందిన వేశ్యల పట్ల వ్యామోహం విద్యావంతుల్లోను, పై అంతస్తుల్లోని వారిలోను ప్రబలంగా వుండిన కాలం అది. వేశ్యా సంపర్కం ఒక ఘనకార్యంగా చెప్పుకునే వారని వీరేశలింగం తన స్వీయ చరిత్రలో రాశారు. ఇటువంటి వ్యామోహంలో పడిపోయి పెడదారి పడుతోన్న భర్తకు, భార్య బుద్ధి చెప్పి దిద్దుబాటు చేస్తుంది. అందువల్ల ఈ కథ దిద్దుబాటు అయ్యింది. మరి వందేళ్ల కిందటి కథను మరోసారి చదవండి...

- ఎడిటర్

రాముడు వీధినడుమ కానవచ్చెను. పట్టరాని కోపముతో వానినిజూచి గోపాలరావు "రామా!రా!"యని పిలిచెను. రాముడు గతుక్కుమని చుట్టపారవైచి 'బాబు' అని డగ్గరెను.

"మీ అమ్మేదిరా?"

"మా యమ్మా? యింటున్నది బాబూ"

"మీ అమ్మకాదురా! బుద్ధిహీనుడా! నాభార్య"

"అమ్మగారా? యెక్కడుంటారు బాబూ? పడున్నారు"

"ఇంట్లోనే లేదు!"

రాముడి గుండెలో దిగులు ప్రవేశించెను. గుమ్మములో అడుగు పెట్టగానే రాముని వీపుపై వీశగుద్దులు రెండుపడెను. 'చంపేస్తిరి బాబూ' అని రాముడు నేలకూలబడెను.

గోపాలుడు సదయహృదయుడు అక్రమ మాచరించితి ననుజ్ఞానము వెంటనేపొడమి

"ఓరి మూర్ఖుడా! భగవంతుడి సృష్టిలోకెల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్యనేర్చిన స్త్రీరత్నమే. శివుడు పార్వతికి సగం దేహము పంచియిచ్చాడు. ఇంగ్లీషువాడు భార్యను బెటర్ హాఫ్ అన్నాడు. అనగా పెళ్లాము మొగునికన్న దొడ్డది అన్నమాట బోధపడ్డదా?"

"నాకేం బోదకాదు బాబు" రామునికి నవ్వు ఆపుకొనుట అసాధ్యమగుచుండెను.

"నీ కూతురు బడికి వెళ్లుతున్నది గదా! విద్య విలువ నీకే బోధపడుతుంది. ఆ మాట అలావుండనియ్యి కాని, నువ్వో, నేనో వెంటనే బయలుదేరి చంద్రవరం వెళ్లాలి. నేను నాలుగు రోజులుదాకా వూరినుంచి కదలడముకు వీలుపడదు. నువ్వు తాతలనాటి నౌఖరువి, వెళ్లి కమలినిని తీసుకురా. కమలినితో యేమిచెప్పవలెనో తెలిసిందా?"

ఆగ్రహావేశము దిగజారి పశ్చాత్తాపము కలిగెను. రాముని చేత లేవనెత్తి వీపు నిమిరి పశువువలె నాచరించితినని యనుకొనుచు గదిలోనికి తీసుకునిపోయెను.

కుర్చీపై కూచుని "రామా! యేమాయెరా?" యని దైన్యముతో ననెను.

"యేటో మాయలావుంది బాబూ".

"పుట్టింటికి వెళ్లియుండునా?"

"అంతవారుకారనా? బాబూ కోపగించితే చెప్పలేనుగాని ఆడారు చదువు నేరిస్తే యేటౌతది?"

"విద్యవిలువ నీకేం తెలుసురా, రామా!" అని గోపాలరావు మోచేతులు బల్లపయినాని వాని నడుమ తలయుంచి యోచించుచుండ కమలిని చేవ్రాత నొకయుత్తరము కానవచ్చెను. దానిని చదువసాగెను.

"అయ్యా".

"'ప్రియ' పోయి 'అయ్యా' కాడికి వచ్చెనా?'

"పెయ్య పోయిందా బాబూ?"

"మూర్ఖుడా! ఊరుకో!"

"అయ్యా! పది దినములాయె. రాత్రులనింటికి మీరాకయే నేనెరుగను. మీటింగులకు బోవుచుంటిమంటిరి. లోకోపకారములగు నుద్యమముల నిదురమాని చేయుచుంటిమంటిరి. మాచెలులవలన నిజమేర్చితిని. నేనింట నుండుటనుగదా మీరు కల్లలు పలుకవలసివచ్చె. నేను పుట్టింటనున్న మీ స్వేచ్ఛకు నిర్బంధమును, అసత్యమునకు అవకాశమును కలుగకుండును. మీచే దినదినమును అసత్యమాడించుటకన్న మీత్రోవకు అడ్డుగనుండకుండుటయే, పతి మేలుకోరిన సతికి కర్తవ్యము కాదా? నేనీ రేయి కన్నవారింటికిజనియెద. సంతసింపుడు. వెచ్చముగాక యేపాటిమిగిలి యున్నను దయనుంచుడు."

ఉత్తరము ముగించి "నేను పశువును" అని గోపాలరావు అనెను.

అదేంటిబాబూ అలా శలవిస్తారు?"

"శుద్ధ పశువును!"

రాముడు అతిప్రయత్నముచే నవ్వు ఆపుకొనెను.

"గుణవతి, విద్యానిధి, వినయసంపన్నురాలు, నా చెడుబుద్ధికి తగిన శాస్తి చేసినది"

"యేటి చేసినారు బాబూ?"

"పుట్టింటికి వెళ్లిపోయినది. గాని నీకు తెలియకుండా యెలా వెళ్లిందిరా?"

రాముడు రెండడుగులు వెనకకు నడిచి,

"నాను తొంగున్నాను కావాల బాబూ! అలకచేస్తే చెప్పచాల్నుగాని బాబు! ఆడదాయి చెప్పకుండా పుట్టినారింటికి యెల్తానంటె లెంపలాయించి కూకోబెట్టాలిగాని, మొగోరిలాగరాతలు, కోతలూ, మప్పితే ఉడ్డోరం పుట్టదా? బాబూ?"

"ఓరి మూర్ఖుడా! భగవంతుడి సృష్టిలోకెల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్యనేర్చిన స్త్రీరత్నమే. శివుడు పార్వతికి సగం దేహము పంచియిచ్చాడు. ఇంగ్లీషువాడు భార్యను బెటర్ హాఫ్ అన్నాడు. అనగా పెళ్లాము మొగునికన్న దొడ్డది అన్నమాట బోధపడ్డదా?"

"నాకేం బోదకాదు బాబు" రామునికి నవ్వు ఆపుకొనుట అసాధ్యమగుచుండెను.

"నీ కూతురు బడికి వెళ్లుతున్నది గదా! విద్య విలువ నీకే బోధపడుతుంది. ఆ మాట అలావుండనియ్యి కాని, నువ్వో, నేనో వెంటనే బయలుదేరి చంద్రవరం వెళ్లాలి. నేను నాలుగు రోజులుదాకా వూరినుంచి కదలడముకు వీలుపడదు. నువ్వు తాతలనాటి నౌఖరువి, వెళ్లి కమలినిని తీసుకురా. కమలినితో యేమిచెప్పవలెనో తెలిసిందా?"

"యేటా? బాబూ! బాబు నాయీపుపగలేసినారు, రండమ్మా అంతాను"

"దెబ్బలమాట మరచిపో, కొట్టినందుకు రెండురూపాయలిస్తాను తీసుకో. మరి యెన్నడు ఆ వూసెత్తకు. కమలినితో గాని తప్పిజారి అనబోయేవుసుమా"

"అనను బాబూ"

"నువ్వు చెప్పవలసిన మాటలు చెబుతాను, బాగా విను, 'పంతులికి బుద్ధివచ్చింది. యిక యెన్నడూ సానులపాట వినరు. రాత్రులు యిల్లు కదలరు, యిది ఖరారు, తెలిసిందా? మిమ్ములను గెడ్డము పట్టుకుని బతిమాలుకున్నానని చెప్పమన్నారు. దయదలచి ఆయన లోపములు బయటుపెట్టక రెండుమూడు రోజులలో వెళ్లిపోయి రమ్మన్నారు. మీరు లేని రోజోయుగముగా గడుపుతున్నారు' అని నిపుణతగా చెప్పు తెలిసిందా?"

"తెలిసింది బాబూ"

"యేమని చెబుతావో, నాతో వొకమాట చెప్పు"

రాముడు తల గోకుకొనుచు "యేటాయేటా అదంతా నాకేం తెలదు బాబూ. నానంతాను - అమ్మా! నామాటినుకొండి. కాలం గడిపినోణ్ణి. ఆడోరు యెజమాని చెప్పినట్టల్లా యిని వల్లకుండాలి. లేకుంటే మా పెద్దపంతులార్లాగ అయ్యగారుకూడా సానమ్మనుంచుగుంతారు. మీ శెవులోమాట, పట్టంలోకి బంగారుబొమ్మలాంటి సానమ్మ వొచ్చింది. మరి పంతులు మనసు మనుసులో లేదు. ఆపై మీసిత్తం! అంతాను"

"ఓరి వెధవా!" అని గోపాలరావు కోపముతో కుర్చీనుండి లేచి నిలిచెను.

ఊసవలె రాముడు వెలికెగసెను.

అంతట మంచము క్రిందనుండి అమృతతనిష్యందిని యగు కలకల నగవును కరకంకణముల హృద్యారావమును వినవయ్యెను.

★



మనం చేసే ప్రతి పనిలోనూ నేడు టెక్నాలజీకే పెద్ద పీట. టెక్నాలజీ వల్ల ప్రపంచంలోని ఏ మూల నుండైనా మనకు కావాల్సిన సమాచారాన్ని, వస్తువులను పొందే అవకాశం నేడు అందుబాటులోవుంది. దీనికోసం ప్రత్యేకంగా కొన్ని వెబ్‌సైట్లు కూడా వున్నాయి. ఇందులో చదువుకూ మినహాయింపు లేదు. ఈ-సేవలు, ఈ-ట్యూషన్లు, ఈ-లెర్నింగ్‌లూ వచ్చేశాయి. ముఖ్యంగా చిన్నారులకు సంబంధించి అనేక వెబ్‌సైట్లు వున్నాయి. తెలుగులో కూడా పిల్లలకు పదాలు, వాటి ఉచ్చారణ, గేమ్స్, కథలు, రామాయణ, మహాభారత, భాగవతాలు అందుబాటులో వున్నాయి.

విజ్ఞాన సముపార్జనకు ఈ-లెర్నింగ్

ఈ-లెర్నింగ్... కంప్యూటర్ సహాయంతో నేర్చుకునే ప్రక్రియ. కంప్యూటర్, ఇంటర్నెట్ వంటి సమాచార పరిజ్ఞానాన్ని వాడుకుంటూ ఎలక్ట్రానిక్ మాధ్యమంగా చెప్పే విద్య. సాంకేతికపరంగా అత్యంత వేగవంతంగా మార్పులు చోటుచేసుకుంటున్న ఈ తరుణంలో నేర్చుకోవడం అన్నది జీవితాంతం కొనసాగే ప్రక్రియ. ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కొత్త సాధనాలను, భావనలను కనిపెడుతున్నారు. అయితే ఈ-లెర్నింగ్ అనేది నేటితరం విద్యార్థుల ముందున్న మరో మంచి అవకాశం. దీనికి వయస్సుతో సంబంధంలేదు. ముఖ్యంగా ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ వంటి ప్రొఫెషనల్స్‌కు ఇదో చక్కని మార్గం. వివిధ రకాల కంప్యూటర్ లాంగ్వేజీలు, కొత్త కొత్త కోర్సులు, అంతర్జాతీయ అధ్యాపకుల సలహాలు, సూచనలు, గెస్ట్ లెక్చరర్ల వీడియోలు విద్యార్థులకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. ఉదా: ieee.org ఈ వెబ్ సైట్లో నమోదుచేసుకున్న విద్యార్థులకు దేశవ్యాప్తంగా విద్యాపరమైన సమాచారంతోపాటు అవసరమైన వీడియో పాఠాలను కూడా అందిస్తారు.

ముఖ్యంగా పిల్లలకు సంబంధించిన అనేక వెబ్‌సైట్లు ఇంటర్నెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటి ద్వారా మాటలు, పాటలు, ఆటలు, కథలు ఈ-లెర్నింగ్ సైట్ల ద్వారా నేర్పించవచ్చు. http://kidsone.in/, http://www.e-learningforkids.org/index.html వంటి సైట్లలో పిల్లలకు సంబంధించిన బోల్డంత సమాచారం లభ్యమవుతుంది. ఉదాహరణకు http://kidsone.in సైట్ ద్వారా తెలుగు, తమిళం, హిందీ భాషల్లోని మాటలు, కథలు, రైమ్స్, పద్యాలు పిల్లలకు చాలా చక్కగా నేర్పించవచ్చు. దీనిలోని తెలుగు సెక్షన్‌లో దాదాపు 12 రకాల విభాగాలున్నాయి. వీటిలో బొమ్మలు చక్కగా చదివి వినిపిస్తాయి. ఈ సైట్ పిల్లలను ఆకట్టుకునేలా చాలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇలాంటివే నెట్‌లో అనేక సైట్లు లభ్యమవుతాయి.

కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ సదుపాయం, నిర్దేశిత సాఫ్ట్‌వేర్‌లుంటే చాలు. ఈ-లెర్నింగ్ సర్వీస్‌ను అందిస్తున్న వెబ్‌సైట్లు ఓపెన్ చేసి ఈ-లెర్నింగ్ లభించే సబ్జెక్టుల వివరాలు, అధ్యాపకుల సమాచారం తెలుసుకోవచ్చు. ఈ-లెర్నింగ్ విధానంలో వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వర్చువల్ క్లాసురూమ్స్ అందుబాటులోకొచ్చాయి. వీటిద్వారా మామూలు క్లాస్‌రూంలోనే కూర్చున్న అనుభూతిని పొందొచ్చు.





మరో ముఖ్యమైన అంశం... అత్యున్నత లెర్నింగ్ టెక్నాలజీతో అనుసంధానమైన ప్రక్రియ. ముఖ్యంగా వెబ్ బేస్డ్ ట్రైనింగ్‌లో బోధనకే పరిమితం కాకుండా, బులెటిన్ బోర్డ్స్, చాట్ రూమ్స్, ఇన్‌స్టంట్ మెసేజింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్, డిస్కషన్ థ్రెడ్స్ తదితర సౌలభ్యాలుంటాయి. తద్వారా విద్యార్థి తన సందేహాలను అప్పటికప్పుడే నివృత్తి చేసుకొనే అవకాశం వుంటుంది. అంతేకాకుండా.. కొన్ని ఈ-లెర్నింగ్ సర్వీస్ ప్రొవైడర్లు ఆన్‌లైన్ టెస్ట్‌లు కూడా నిర్వహిస్తుంటారు. పలు ప్రపంచ శ్రేణి విద్యా సంస్థలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు వేదికగా ఉన్న భారత్‌లో ఈ-లెర్నింగ్ రంగం ఇప్పుడిప్పుడే విస్తరిస్తోంది. ప్రొఫెషనల్ విద్యార్థులే కాకుండా, సంప్రదాయ కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. వీరితోపాటు వివిధ రంగాలలోని ఉద్యోగులు సైతం తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు అవసరమైన కోర్సులను ఈ-లెర్నింగ్ ద్వారా అభ్యసిస్తున్నారు. అకడమిక్ కోర్సులే కాకుండా సాఫ్ట్‌వేర్ ప్యాకేజీల వంటి పలు లెర్నింగ్ కోర్సులు అందుబాటులో వుంటున్నాయి. దేశంలోని పలు యూనివర్సిటీలు తాము అందించే కోర్సులకు ఈ-లెర్నింగ్ విధానంలోనూ బోధన సాగిస్తున్నాయి. ఐఐఎం, ఐఐటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, సింబయాసిస్ వంటి ప్రముఖ విద్యా సంస్థలు ఈ-లెర్నింగ్ కోర్సులను నిర్వహిస్తున్నాయి. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా తదితర దేశాల్లోని ఇనిస్టిట్యూట్‌లు ఆన్‌లైన్ డిగ్రీ, సర్టిఫికెట్ ప్రోగ్రాంలను కూడా అందిస్తూ సిలబస్ బోధనలో ఈ-లెర్నింగ్ మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. పోటీ పరీక్షలు రాసే వారికి కూడా ఈ-లెర్నింగ్ అందుబాటులో ఉండటం విశేషం. దూరవిద్యా విధానంలో చదువుతున్న విద్యార్థులకూ ఈ-లెర్నింగ్ చక్కని సదుపాయంగా మారుతోంది. ఇగ్నో, అన్నామలై వంటి ఇనిస్టిట్యూట్‌లు వెబ్ కాన్ఫరెన్సింగ్ పేరుతో ఈ-లెర్నింగ్‌కు శ్రీకారం చుడుతున్నాయి. కాల్‌సెంటర్, బిపీఒ వంటి విభాగాల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది.

మంచీ...చెడూ...

ఈ-లెర్నింగ్‌ను సక్రమంగా అమలుచేసే సంస్థలు కనిపించడం లేదు. ఒకటీఅరా వున్నా వాటికి సరైన ప్రచారమూ లేదు. అవి ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాలకు అంత గుర్తింపూ లేదు. మన విశ్వవిద్యాలయాలు తమ డిస్టెన్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను ఈ-లెర్నింగ్ పద్ధతిలో ప్రవేశపెడితే ఈ దళారీలు, నకిలీల బెడదను తొలగించవచ్చు. అంతేకాకుండా ఆ డిగ్రీకి కూడా ఒక సార్థకత చేకూరుతుంది.

ఇంటర్నెట్ ప్రభంజనంతో వ్యాపార ధోరణి ఇంట్లోనే తిష్టవేసింది. అందులో ఈ-లెర్నింగ్ కూడా ఒకభాగం. ముందు ఒకరు లెర్నింగ్ సైటులో చేరి వారందించే కోర్సును చేస్తారు. ఆ తర్వాత పదిమందిని చేర్చాలి. వాళ్లలో ఒక్కొక్కరు తిరిగి పదిమందిని చేర్చాలి. అందరికీ దీన్లో వాటా ఉంటుంది. అంటే, మీరు కట్టే డబ్బు కొద్దిరోజుల తర్వాత మరింత డబ్బును సంపాదించి పెడుతుంది. ఇదొక వ్యాపార ధోరణి. చాలామంది పెద్ద ఉద్యోగాల్లో ఉన్నవారు కూడా అత్యాశకు పోయి ఉద్యోగాలు మానేసి ఇదే వ్యాపకంగా పెట్టుకున్నారు. దీనివల్ల కొంత నష్టం కూడా జరుగుతోంది.

- కె.ఎక్స్.రాజు

ఈ న్యూస్

ఐబిఎం తొలి మహిళా సిఈవో

ఐబిఎం- (ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్స్) వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన కంపెనీ. ఈ వందేళ్లలో ఎప్పుడూ ఒక మహిళను సిఈవోగా నియమించిన దాఖలా లేదు. కానీ ఒక్కోసారి చరిత్ర సృష్టించడం కోసమే కొంత మంది పుడతారు. అలాంటి చరిత్ర సృష్టించిన ఓ మహిళ... 'ఐబిఎం' కొత్త సిఈవోగా నియమితులైన వర్జీనియా జినీ రోమెట్టి (54). 2002 జనవరి నుండి సిఈవో బాధ్యతలను నిర్వహిస్తున్న శామ్ పల్మిసానో స్థానంలో ఛైర్మన్‌గా రోమెట్టి బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ప్రపంచంలోని రెండు అతి పెద్ద టెక్నాలజీ కంపెనీలకు ఇద్దరు మహిళలు సిఈవోలుగా కొనసాగుతున్నట్లయింది. ఇటీవలే 'హెవ్లెట్ పాకార్డ్' కంపెనీ సిఈవోగా మెగ్ విట్ నియమితులైన విషయం తెలిసిందే. అంతక ముందు మెగ్ విట్ 'ఈబే' కంపెనీ సిఈవోగా చేశారు.



సూపర్ కంప్యూటర్

సూపర్ కంప్యూటర్ల తయారీలో అగ్రగామిగా దూసుకుపోతున్న జపాన్ మరో విజయం సాధించింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పనిచేయగల సూపర్ కంప్యూటర్‌ను రూపొందించిన జపాన్, తాజాగా మరింత వేగవంతమైన కంప్యూటర్‌ను తయారుచేసి తన రికార్డును తానే అధిగమించింది. గతంలో సెకనుకు 8 క్వాడ్రిలియన్ల (ఒక క్వాడ్రిలియన్ = వెయ్యి లక్షల కోట్లు) లెక్కలు చేసే సూపర్ కంప్యూటర్‌ను తయారుచేసిన జపాన్ శాస్త్రవేత్తలు తాజాగా సెకనుకు 10 క్వాడ్రిలియన్ల లెక్కలు చేసే కంప్యూటర్‌ను రూపొందించారు. సుమారు 88 వేలకు పైగా ప్రాసెసింగ్ యూనిట్లతో జపాన్‌లోని రెకైన్, ఫుజిత్సు సంస్థల శాస్త్రవేత్తలు 'కె' కంప్యూటర్ పేరుతో దీనిని సంయుక్తంగా అభివృద్ధిపర్చారు. సాధారణంగా సూపర్ కంప్యూటర్లు మామూలు కంప్యూటర్ల కంటే 10 వేల రెట్లు వేగంతో పనిచేస్తాయి. భూకంపాలు, సునామీల వల్ల భవనాలకు ఏర్పడే ముప్పును ఊహించడంతోపాటు ఇతర అనేక పరిశోధనలకు శాస్త్రవేత్తలు వీటిని వినియోగిస్తున్నారు.



కులవ్యవస్థపై స్థూల అవగాహన

భారతదేశంలో కుల వ్యవస్థను గురించి అర్థం చేసుకోవడం కొంత క్లిష్టమైన వ్యవహారం. దేశంలో కులవ్యవస్థ ఈ సమాజానికి ఒక శాపంగా పట్టి పీడిస్తోంది. ప్రపంచంలో ఎక్కడా కన్పించనన్ని కులాలు మనకు ఇక్కడ కన్పిస్తాయి. శ్రమ విభజన ఆధారంగా ఈ కుల వ్యవస్థ ఏర్పడిందనేది నిర్వివాదాంశం. దీన్ని అందరూ అంగీకరిస్తున్నారు. ప్రాచీన సమాజాలైన ఈజిప్టు, గ్రీసు, చైనాలో కూడా వృత్తిని బట్టి సమాజ విభజన జరిగింది. అయితే కులాలు, వర్ణాలు అనేవి అప్పుడు లేవు. భారతదేశంలో ప్రాచీన నాగరికత ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆర్యులు రాకముందే ఇక్కడ వృత్తిపరమైన సాంఘిక విభజన జరిగినట్లు సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు బిఎస్ఎల్ హనుమంతరావు తెలిపారు. వాస్తవానికి ఈ పుస్తకాన్ని భారతదేశంలో కులవ్యవస్థపై జరిగిన సదస్సులో పలువురు ప్రముఖులు ప్రవేశపెట్టిన పత్రాలు, ఉపన్యాసాలతో కూర్చారు. ఈ సదస్సులో డా॥ఆరుద్ర నుంచి చంద్ర రాజేశ్వరరావు వరకూ ఎందరో ప్రముఖులు వ్యక్తం చేసిన అంశాలను పొందుపరిచారు. కులవ్యవస్థ గురించి స్థూలంగా అర్థం చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆరుద్ర వివిధ కులాల పుట్టుపూర్వోత్తరాలను గురించి సవివరంగా వివరించారు. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి కులభేదాలను నిచ్చెనలా ఉపయోగించునే వర్గాలు మాటల్లో సమానతను వల్లెవేస్తున్నా చేతల్లో అసమానతలనే శాశ్వతంగా ఉంచేందుకు ప్రయత్నిస్తాయని ఆరుద్ర చెప్పిన విషయం అక్షర సత్యం. ఇది మనకు పలు సందర్భాల్లో కన్పిస్తూనే ఉంది. రాచరిక వ్యవస్థలోనూ, సూత్రకారుల కాలంలోనూ కులవ్యవస్థ వికృత రూపం ధరించినట్లు డాక్టర్ మాడభూషి భావనాచార్యులు వివరించారు. రక్త సంబంధీకుల మధ్య దాంపత్య సంబంధాలు నిషేధించిన నాటి తెగలలోని గుంపులకు చిహ్నంగా కులం అనేది వచ్చిందని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.



కులాల సమస్యకు పరిష్కారముందా అనే అంశంపై మాట్లాడుతూ ఒకే కులంలో కూడా దోపిడీ వర్గాలు, పీడిత వర్గాలు ఉన్నట్లు మహీధర రామమోహనరావు వివరించారు. ఇంకా కత్తి పద్మారావు అనేక మంది ప్రముఖుల పుస్తకాల నుంచి కూడా ముఖ్యమైన విషయాలను ఉటంకించారు. ఆయా ప్రముఖులు చెప్పిన అంశాలనే ఇందులో ప్రచురించినప్పటికీ సాధారణ పాఠకునికి ముఖ్యంగా తెలుగు అంతగా రాని యువతకు అర్థమయ్యే రీతిలో వ్యాసాలు లేవు. వాటిని ఇంకొంచెం సరళమైన భాషలోకి మార్చి ఉంటే ఈ పుస్తకం ఉద్దేశం ఇంకా ఎక్కువగా నెరవేరి ఉండేదనిపిస్తోంది. కుల వ్యవస్థను అర్థం చేసుకొనేవారు కొంత నింపాదిగా చదువుతూ అర్థం చేసుకోవచ్చు. ఇందులో 15 మంది ప్రముఖుల ప్రసంగాలతో పాటు రెండు అనుబంధాలను కూడా చేర్చడం బాగుంది. ఎస్‌జి సరదేశాయ్ రచించిన 'సామాజిక విప్లవానికి ఆటంకం కుల వ్యవస్థ', అలాగే ఎబి బర్ధన్ రాసిన 'కులాలు, వర్గాలపై అవగాహన-కర్తవ్యం' అనే వ్యాసాలను అనుబంధంగా ఇవ్వడం బాగుంది. ఇది కుల వ్యవస్థను గురించి అర్థం చేసుకోగోరే వారు తప్పకుండా చదవాల్సిన పుస్తకం.

భారతదేశంలో కులవ్యవస్థ; వెల: రూ.60,

పేజీలు : 122, ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్

- సింహాద్రి సరోజిని

చదివించే కథలు



కథా సాహిత్యం పుట్టినిల్లు మన ప్రాంతం. గుణాఢ్యుని బృహత్ కథ దగ్గర నుండి నేటి కాలం దాకా ఎన్నో వేల కథకులు వచ్చారు. లక్షల్లో కథలు వచ్చాయి. తల్లి జోల పాటకు తోడుగా, అమ్మ చెప్పే అందమైన చందమామ కథల నుండి నేటి సినిమా కథల దాకా వింటున్నాం. కంటున్నాం. సమాజం పట్ల బాధ్యతతో కథకులు కథలు రాస్తారు. రాస్తున్నారు. కొందరు ఊహాలోకంలో విహరిస్తున్నారు. కల్పిత కథాసాహిత్యం కొందరు రాస్తున్నారు. నాలుగు దశాబ్దాల కిందటే బాధ్యతాయుతంగా కథలు రాసినవారు వారాల కృష్ణమూర్తి. ఈ సంపుటిలో 17 కథలున్నాయి. మనుషులు, ఆత్మీయతలు, మూఢ నమ్మకాలు, మత విశ్వాసాలు మోసంతో జనం డబ్బు దోచే వారు... ఇలా సమాజంలో పలు రంగాల్ని నిశితంగా పరిశీలించి ఈ కథలు రాశారు. "ఇదీ ఇంతేనా?" కథ 1977లో రాసింది. "నూకాలమ్మ గుడి" జాతర... ఆ గుడి ఎలా ఏర్పడింది, కిట్టిగాడి అమాయకపు పాత్ర!! మాలచ్చిమి వంటి మీదకు పూనకం రావడం, "పులి సివర సింహపు కాడ, బాట పక్కన మోరీ కాడ సూడంద్రా అగుపిత్తా" అనడం గుడి కట్టించే తీరు జనం గురించి ఆలోచించే గొర్రెల్ని, మేకల్ని కాసుకుని బతికే గొల్లాడు (కిట్టిగాడు) పాత్రలు, వాటిని కవి నడిపిన తీరు పాఠకుల్ని ఆలోచింపజేస్తుంది. ఎవరో యాత్రికులు స్నానాలు ముగించుకుని అలంకరించుకుని వెళ్లిపోవడం, ఆ సమయంలో గట్టుమీద రాయిపై పడిన పసుపు, కుంకుమ చూసి మహత్యంగా భావించడం, గుడి కట్టించడం, కిట్టిగాడు చూడడం, ఆలోచించడం ఈ దేవుళ్లు, గుళ్ల ఇలాగే వెలుస్తాయా?" అయితే మనూర్లో రాములోరు కూడా ఇలాగే ఎలిశాడా?" అనుమానంగా ఆకాశంలోకి చూశాడు (పేజీ 13). ఈ కథ 1977 మే నెల విజయ పత్రికలో వచ్చింది. అలాగే అందరికీ మంచి చెడులు, చక్రాలు, జాతకాలు చెప్పే శాస్త్రి తన కూతురు కోసం సంబంధం అడగాలని చిక్కడపల్లి రావడం, అప్పటికే ఆ పెళ్లి కొడుకు వర్ణాంతర, మతాంతర పెళ్లి చేసుకోవడం, అసెంబ్లీ ముందు చిలుక జోస్యం చెప్పించుకోవడం... అక్కడ ఒకరు శాస్త్రిని గుర్తుపట్టి పలకరించడం, తన వృత్తి వైఫల్యాలకు జోతిష్యంలోని "గుట్టు" రట్టుకావడం, కొండదొర మాటలు శాస్త్రిలో అవమాన భారాన్ని కలిగించడం చూస్తాం. ఇది "ఒక్కటే జవాబు" కథాంశం. ఇది 1997 ఆంధ్రప్రభలో ప్రచురణైన కథ. ఆరంభ కథలో గొర్రెల కిట్టిగాడు అమాయకంగా ఉంటూనే జీవితంలో వాస్తవాలు గ్రహించడం ఆఖరికథలో (ఈ సంపుటిలో) పండితుడైన ఓ శాస్త్రి తన జోస్యంలోని సారాన్ని గ్రహించడం తానూ అందరిలాగే చిలుక జోస్యం కోసం వెళ్లడంలో కథలోని బిగువు, పాత్రల బరువు కనిపిస్తాయి. జ్ఞాన దశగా జన విజ్ఞానాభివృద్ధి జోగాలి అనే కవి ఆలోచన, తపన అగుపిస్తాయి. 'నిశ్శబ్ద సంకేతం' కథ వామపక్ష కార్యకర్తలు ఆలోచించాల్సిన కథ. దారితప్పిన విప్లవకారులను పరోక్షంగా సమర్థించడం ఈ కథలో కనిపించింది. నారాయణ పాత్ర కాస్త విశ్లేషిస్తే బాగుండేది. కథంతా 'రాజమ్మ' చెప్పడం కథనంలో కొంచెం లోపంగా అనిపించింది. అన్ని కథలూ చదివింపజేస్తాయి.

పేజీలు : 160, వెల : 80/-, రచయిత : వారాల కృష్ణమూర్తి,

ప్రతులకు : ప్లాట్‌నెం.657, శ్రీకృష్ణదేవరాయ నగర్,

వనస్థలిపురం, హైదరాబాద్-70.

- తంగిరాల చక్రవర్తి



నవ్వుల్ - పువ్వుల్

నిజంగా అలా ఉన్నానా?

ఈ మధ్య వెంకట లక్ష్మికి పత్రికలు చదివిన దగ్గరనుంచి ఒకటే ఆందోళన. తన వయస్సు మీద పడుతోందని, భర్త తనను నిర్లక్ష్యం చేస్తాడేమోనని బెంగ పట్టుకుంది. దాంతో టీవీల్లో చూసి సౌందర్యాన్ని అధికం చేసేవని భావించిన సామాగ్రి తెచ్చుకొని ఒక రోజు పట్టించి ఏవండీ నిజంగా చెప్పండి ఇప్పుడు నేనెలా ఉన్నాను అంది.

ఎగాదిగా చూసిన భర్త 'చర్మాన్ని చూస్తే 20, జుత్తును చూస్తే 18, నీ ఫిగర్‌ను చూస్తే 25...' అంటుండగానే

'మీరు నిజంగా ఎంత మంచివారండీ' అంటూ పొంగిపోతుండగా భర్త 'ఒక్క క్షణం ఆగు. వాటన్నింటిని కూడి ఎన్నేళ్లదానిలా ఉన్నావో చెబుతా' అన్నాడు.

పత్రికా వార్తలు

సుబ్బారావ్ ఈ రోజు ఉదయం పత్రికను చూశారా అన్నాడు పక్కింటి రామారావు.

చూశాను, చుట్ట చుట్టి చెత్తబుట్టలో కూడా పడేశాను అన్నాడు సుబ్బారావు.

నేనింకా చదవలేదోయ్ అన్నాడు రామారావు విచారంగా మొహం పెట్టి.

మీరు మిస్సయిందేమీ లేదు లెండి. కొన్ని కాఫీ మరకలు, మా ఆవిడ తిన్న కమలా తొక్కలు మాత్రమే దానిలో ఉన్నాయి అంటూ ముక్తాయించాడు సుబ్బారావు.

ఒకే ఒక్క కోరిక

ఓ రోజు సుబ్బారావుకు కలలో ఇష్ట దేవత కనిపించింది. భక్తా ఒకే ఒక్క కోరిక కోరుకో ఇస్తా అంది.

దానికి సుబ్బారావు అమ్మా నేను శాశ్వతంగా జీవించే వరం ప్రసాదించు తల్లీ అన్నాడు.

భక్తా నీ కోరిక అసమంజసం. అలాంటి వాటిని నేను ప్రసాదించకూడదు. మరో కోరిక కోరుకో అంది.

వెంటనే ఏమాత్రం ఆలోచించకుండా అయితే తల్లీ మాటతప్పవుగా అని హామీ పొంది మా దేశంలో అవినీతి అంతమయ్యే వరకు నేను చావకుండా ఉండే వరం ఇవ్వు అన్నాడు. దేవత ఫ్లాటయింది.

ఆలస్యం

(పోస్టాఫీసులోని తపాలా చిరుద్యోగిని కొండ ప్రాంతాలకు చెందిన ఓ పెద్ద మనిషి ఇలా సతాయిస్తున్నాడు)

పెద్దమనిషి: నా చిన్నతనంలో గుర్రం మీద వచ్చే పోస్ట్‌మాన్ టౌన్‌కు వచ్చిన ఉత్తరాన్ని రెండురోజుల్లో తెచ్చి ఇచ్చేవాడు. అలాంటిది ఇప్పుడు ఎందుకు ఆలస్యం అవుతోందో చెప్పు.

పోస్ట్‌మ్యాన్: (కొద్దిసేపటి తర్వాత తాపీగా) సార్ మీ చిన్ననాటి గుర్రం ఇప్పుడు ముసలిదై పోయింది, రోజూ పరుగెత్తటం కష్టంగా ఉందట.

విశ్వాస పాఠశాల

విశ్వాస పాఠశాల ప్రాథమిక తరగతుల్లో చేరేందుకు కొన్ని కుక్కలు వచ్చాయి. కోర్సు పూర్తి అవుతుండగా ఒకరోజు రెండు కుక్కలు ఇలా మాట్లాడుకున్నాయి. ఈ స్కూల్లో నాకు నచ్చనిది ఒకటేనే అంది మొదటి కుక్క.

ఏమిటే అంది రెండవది.

ఏముంది నిజజీవితంలో ఒక్కసారి కూడా మనం ఉపయోగించే అవకాశం లేని వాటి గురించి ఈ స్కూలు ఇన్ని పాఠాలు చెప్పటమే బాగోలేదు.

కష్టకాలపు తెలివి

ఇబ్బందుల్లో ఉన్న ఒక కంపెనీ యజమాని ఖర్చులెలా తగ్గించుకోవచ్చో ఆచరణాత్మక సలహా చెప్పిన వారికి పదివేల రూపాయల బహుమతి ఇస్తా అని ప్రకటించాడు. ఒక యువకుడికి ఆ బహుమతి వచ్చింది. మిగతావారంతా అంత తెలివిగల సలహా ఏం చెప్పాడబ్బా అని గుమికూడి విషయం చెప్పమన్నారు.

ఏముంది భవిష్యత్తులో ఇచ్చే బోనస్ వెయ్యి రూపాయలకు తగ్గించమని చెప్పా.

వారసత్వం

డాక్టర్: ఈ జబ్బు మీకు మీవల్ల రాలేదు. వంశపారంపర్యంగా వచ్చింది. ఆపరేషన్ చేస్తే నయం అవుతుంది.

వ్యక్తి: సంతోషం డాక్టర్. అయితే ఆ ఆపరేషన్ ఏదో మా తాతయ్యకు చేసెయ్యండి.

-సత్య

అట్టమీది కథ



గుజరాత్...అన్న మాట చెవిన పడితే చాలు! గోద్రా అనంతర హింసరచన గుర్తుకొస్తుంది!! మతోన్మాద శక్తుల పదఘట్టనలు వినిపిస్తాయి!!! గాంధీ పుట్టిన రాష్ట్రంలో గుంపులకొద్దీ గాడ్సేలు కనిపిస్తారు. అహింస, శాంతి, పరమత సహనం ప్రబోధించిన జాతిపిత జన్మస్థలం హింసకు పర్యాయపదంగా మారిపోవడం అగుపిస్తుంది. మైనార్టీలపై సాగిన నాటి మారణకాండను అడ్డుకుని ఆదుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్రమోడియే అందుకు వెన్నుదన్నుగా నిలిచారని తెల్సినప్పుడు మనసున్న ప్రతి హృదయం బాధతో మూల్గుతుంది. 'అందుకు బలమైన సాక్ష్యమిదుగో...' అంటూ పోలీసు అధికారి సంజీవ్‌భట్ తన బలమైన గొంతుకను వినిపించడం, సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి ముఖ్యమంత్రికే సవాల్ విసరడం చిన్న విషయం కాదు. అందుకు పూనుకున్న సంజీవ్‌భట్ గుజరాత్ ప్రభుత్వం నుంచి ఎదురౌతున్న కక్ష సాధింపు చర్యలను ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. ఆ వివరాలు ఈ వారం అట్టమీద కథలో....

సాహసమే సాక్షిగా...

- బి. అమరనారాయణ

ప్రఖ్యాత బాలీవుడ్ సినీ నిర్మాత మహేష్‌భట్ మాటల్లో చెప్పాలంటే 'సత్యం కోసం పోరాటం సాగిస్తున్న నిజమైన కథానాయకుడు సంజీవ్‌భట్'. ఆయన, ఆయన కుటుంబం సత్యం కోసమే పోరాటం సాగిస్తున్నారు. మోడీకి వ్యతిరేకంగా అఫిడవిట్ దాఖలు చేయగానే ఆయనపై కక్ష్యసాధింపులు మొదలయ్యాయి. ఉద్యోగం నుంచి తీసేశారు. జైలుకు పంపారు. మానసికంగా ఎంతో వేదనకు గురిచేశారు. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా ఆయన అదరలేదు. బెదరలేదు. సాహసమే సాక్షిగా న్యాయ పోరాటం సాగిస్తున్నారు. పోలీసు అధికారుల సంఘంతో పాటు అనేక ప్రజాసంఘాలు కూడా ఆయనకు అండగా నిలిచాయి. జైలు నుంచి విడుదలై తన పోరాటాన్ని సాగిస్తున్న సంజీవ్‌భట్ 1963 డిసెంబర్ 21న ముంబయిలో జన్మించారు. అహ్మదాబాద్‌లోని సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఆ తర్వాత బొంబాయి ఐఐటిలో చేరారు. అక్కడ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాక 1988లో ఇండియన్ పోలీసు సర్వీస్‌లో చేరారు. గుజరాత్ కేడర్‌లో నియమితులయ్యారు. సంజీవ్ గొప్ప అథ్లెట్ కూడా. పలు జిల్లాలు, పోలీసు కమిషనరేట్లు, విభాగాల్లో ఆయన 23 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. 1999-2002 మధ్యకాలంలో రాష్ట్ర ఇంటలిజెన్స్ బ్యూరో డిప్యూటీ ఇంటలిజెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్‌గా ఆ సమయంలో గుజరాత్ అంతర్గత భద్రత గురించిన అన్ని విషయాలు ఆయన పర్యవేక్షించేవారు. సరిహద్దు భద్రత, తీరప్రాంత రక్షణ, గుజరాత్‌లోని కీలక కార్యాలయాలు, సంస్థల భద్రతను కూడా ఆయనే చూసేవారు. ముఖ్యమంత్రి భద్రతతో సహా అనేకమంది వివిఐపి భద్రతనూ పర్యవేక్షించేవారు. అంతేకాదు కేంద్ర నిఘా సంస్థలు, సైనిక బలగాలతో నిఘా సమాచారాన్ని అందిపుచ్చుకునేందుకు నోడల్ ఆఫీసర్ హోదాలోనూ పనిచేశారు.

2002 ఫిబ్రవరి 27న గోద్రా పట్టణంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఎస్-6 బోగీ తగలబడింది. 58 మంది విశ్వ హిందూ పరిషత్ కరసేవకులు చనిపోయారు. ముస్లింలే ఈ రైలును తగులబెట్టారన్న ఆరోపణలతో కమలదళాలు గుజరాత్‌లో రావణకాష్టం సృష్టించాయి. గోద్రా ఘటనలో 58 మంది మాత్రమే చనిపోగా.. పరివార్ శక్తులు సాగించిన మారణకాండలో వేలాది మంది ముస్లింలు హత్యకు గురయ్యారు. వేలాది మంది ఇళ్లు వదిలి వెళ్లిపోయారు. పోలీసు కాల్పుల్లోనే 200 మంది దాకా చనిపోయారు.

ఈ మారణకాండ జరిగినప్పుడు సంజీవ్

భట్ నోడల్ ఆఫీసర్‌గానే ఉన్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని అత్యున్నత విభాగాలన్నింటితోనూ సంప్రదింపులు జరిపేవారు. ఆయా శాఖలు అంతరంగికంగా చర్చించే ఎంత రహస్య సున్నిత సమాచారమైనా భట్‌కు తెలిసేది. గోద్రా ఘటనకు దారితీసిన అసలు వాస్తవాలేంటి.. ఆ తర్వాత జరిగిన నరమేధం వెనుక దాగిన ప్రభుత్వ కుట్ర, అధికార నిర్లక్ష్యానికి సంబంధించి తనకు తెలిసిన సమాచారమంతటిని పత్ర సహిత ఆధారాలతో సిట్‌కు అందజేశారు సంజీవ్. గుజరాత్ మత ఘర్షణల్లో ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ, ఆయన మంత్రులు, ఇతర ప్రభుత్వ పెద్దల పాత్రపై దర్యాప్తు చేపట్టిన జస్టిస్ నానావతి, జస్టిస్ మెహ్తా కమిషన్ ముందు భట్ హాజరై వివరించారు. అసలు నేరస్తులను బోనెక్కించాలన్న తపనతో ఆయన తన పోరాటం సాగిస్తూనే ఉన్నారు. తాజాగా గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టుకు సంజీవ్‌భట్ ఓ అఫిడవిట్ దాఖలు చేశారు. కక్షసాధింపు చర్యలకు దిగిన మోడీ సర్కార్ చిన్న కేసులో ఇరికించి సెప్టెంబర్ 30న అరెస్టు చేయించింది. ఆయన అఫిడవిట్‌కు దన్నుగా తన చేత మరో అఫిడవిట్‌ను బలవంతంగా దాఖలు చేయించారని సంజీవ్ డ్రైవర్‌గా వ్యవహరించిన పిసి కెడి పంత్ చేసిన ఫిర్యాదుతో సంజీవ్‌ను అరెస్టు చేసినట్లు మోడీ సర్కార్ చెబుతోంది. వాస్తవానికి గుజరాత్ మాజీ మంత్రి హరేన్‌పాండ్య హత్యకేసుకు సంబంధించి ప్రభుత్వంలోని కొందరు పెద్దల ప్రమేయముందంటూ.. అందుకు బలమైన సాక్ష్యాధారాలను పరిశీలించాల్సిందిగా అరెస్టుకు రెండు రోజుల ముందు అఫిడవిట్ దాఖలు చేశారు. అంటే అసలు కారణమేంటో ఇట్టే అర్థమైపోతుంది.

పోలీసు అత్యున్నత అధికారులు, మహేష్ భట్, అన్నా హజారే వంటి ప్రముఖులు భట్

ఫిబ్రవరి 27న ఏం జరిగింది?

సంజీవ్ భట్ సుప్రీంకోర్టుకు దాదాపు 600 పేజీల సాక్ష్యాధార సహిత అఫిడవిట్‌ను దాఖలు చేశారు. సారాంశం ఇలా వుంది.

"గోద్రా ఘటన అనంతరం రాత్రి చాలా పొద్దుపోయాక ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ సీనియర్ అధికారులతో అత్యున్నత సమావేశం నిర్వహించారు. 'గోద్రా దుర్ఘటనపై హిందువులు ఆగ్రహంతో ఉన్నారు. వారి ఆగ్రహాన్ని వెళ్లగక్కనీయండి. మీరు పట్టించుకోవద్దు. చూసీచూడనట్లు వదిలేయండి' అని ముఖ్యమంత్రి మాకు ధర్మసందేశం ఇచ్చారు. ఆయన అనుచర అధికారులకు మోడీ ఆకాంక్ష ఏంటో అర్థమైంది. ఆ సమావేశానికి నేనూ వెళ్లాను. గోద్రా ఘటన అనంతర దారుణాలకు ముఖ్యమంత్రి, ఆయన సహచర మంత్రులు, ఇతర ప్రభుత్వాధినేతలు, పోలీసు ఉన్నతాధికారులకు ప్రమేయముంది. మాజీ మంత్రి హరేన్‌పాండ్య హత్యకు సంబంధించి నేను సేకరించిన సాక్ష్యాధారాలను ధ్వంసం చేయాల్సిందిగా మోడీ, హోంశాఖ మాజీ మంత్రి అమిత్‌షా ఒత్తిడి చేశారు. వారి మాట విననందుకు నన్ను వేధించారు. సబర్మతి జైలు అధిపతి స్థానం నుంచి తప్పించి రెండు నెలల పాటు ఏ శాఖకు మార్చకుండా వేధించారు".. (సంజీవ్‌భట్ అఫిడవిట్)



కుటుంబం కొండంత అండ

న్యాయం కోసం సంజీవ్‌భట్ సాగిస్తున్న పోరాటానికి ఆయన కుటుంబం కొండంత అండగా నిలుస్తోంది. ఆయనకు భార్య శ్వేత, కూతురు, కొడుకు ఉన్నారు. కూతురు ఎంబిబిఎస్ ఆఖరి సంవత్సరం చదువుతుండగా తనయుడు ఇంటర్ చదువుతున్నాడు. మాజీ మంత్రి హరేన్‌పాండ్య హత్య కేసుకు సంబంధించిన ఆధారాలను బయట పెట్టవద్దంటూ మోడీ సర్కార్ చేసిన ఒత్తిడిని లెక్కచేయకపోవడంతో 2003 నుంచి గుజరాత్ ప్రభుత్వం సంజీవ్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలున్నాయి. అప్పటి నుంచి ఎదురవుతున్న వేధింపులను సంజీవ్ కుటుంబం ఎదుర్కొంటోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 30న సంజీవ్ భట్‌ను అరెస్టు చేసి, జైల్లో ఉండగానే ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఆయన భార్య, పిల్లలు ఏమాత్రం జంకలేదు. 'సరైన లక్ష్యంతో వెళ్తున్న అధికారి భార్యగా గర్విస్తున్నాను. ఎన్ని ఇబ్బందులొచ్చినా ఆయనకు మా సహకారం ఉంటుంది' అని సంజీవ్ భార్య శ్వేత అంటారు. మోడీ సర్కారు కక్షసాధింపు చర్యలతో తరచూ శాఖలు మార్చడం..బదిలీ చేయడం..లాంటి ఇబ్బందులన్నింటిని సంజీవ్ కుటుంబం భరిస్తూనే ఉంది. తమ పిల్లలు తండ్రిలానే చాలా ధైర్యవంతులని తనకు వారే అండగా నిలబడి ధైర్యం చెబుతున్నారని శ్వేత అంటారు. తమకు ఎదురవుతున్న ఇబ్బందులు, వేధింపులపై స్వచ్ఛంద సంస్థలతో కలిసి శ్వేత కూడా న్యాయపోరాటం సాగించారు. సంజీవ్ అరెస్టు తర్వాత ఆయనను వెంటనే విడుదల చేయాలంటూ ప్రదర్శనలు నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి చిదంబరానికి, డిజిపికి పదేపదే లేఖలు రాసి శాంతియుత పోరాటం సాగించారు. వీరికి తోడుగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు, ఐపిఎస్ అధికారుల సంఘం బాసటగా నిలిచాయి. సంజీవ్‌ను విడుదల చేసేవరకు న్యాయపోరాటం సాగించాయి.



అరెస్టును తీవ్రంగా ఖండించారు. ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు నిరసన ప్రదర్శనలు చేశాయి. తక్షణమే విడుదల చేయాలని సర్వత్రా డిమాండ్ వెల్లువెత్తింది. దీంతో ఆయనకు గత అక్టోబర్ 17న బెయిల్ మంజూరు చేసి విడుదల చేశారు. మోడీని క్రిమినల్‌గానే చూడాలని, సత్యం కోసం తన పోరాటం కొనసాగుతుందని విడుదల అనంతరం సంజీవ్ ప్రకటించారు.

నిలదీసేవారందరికీ వేధింపులే..

గోద్రా ఘటన తర్వాత తనను ఎవరు వేలెత్తి చూపినా ..మోడీ కక్ష సాధింపులతోనే సమాధానమిస్తున్నారు. వేధింపులతోనే బదులిస్తున్నారు. భట్ ఒక్కరే కాదు..ఎంతో మంది సీనియర్ పోలీసు అధికారులు, స్వచ్ఛంద కార్యకర్తలు ఆయన వేధింపులకు బలయ్యారు. పదవులు పోగొట్టుకున్నారు. రావాల్సిన ప్రమోషన్లు తొక్కిపెట్టారు. ఇలా మోడీ సర్కార్ వేధింపులు ఎదుర్కొన్న వారిలో పోలీసు అధికారులు రాహుల్‌శర్మ, ఆర్‌బి శ్రీకుమార్, స్వచ్ఛంద కార్యకర్తలు తీస్తా సెతల్వాద్, షకీల్ తర్మీజి ...ఇలా ఎంతోమంది ఉన్నారు.

రాహుల్ శర్మ: ఈయన డిఐజిగా ఉండేవారు. 2002 నరమేధం సమయంలో కొందమంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారుల సంభాషణల రికార్డులను నానావతి కమిషన్‌కు, సిట్‌కు అందజేశారు. దీంతో మోడీ సర్కారుకు కోపం వచ్చింది. అధికార రహస్యాల చట్టం కింద చార్జిషీట్ దాఖలు చేసింది.

ఆర్‌బి శ్రీకుమార్: ఈయన కూడా 2002లో ఇంటలిజెన్స్ బ్యూరోలో డిఐజిగా ఉండేవారు. గుజరాత్ మారణకాండ సమయంలో పోలీసులు బాధ్యతలు నిర్వర్తించకుండా ప్రభుత్వమే అడ్డుకుందని ఆరోపించారు. నానావతి కమిషన్ ఎదుట సాక్ష్యం కూడా చెప్పారు. దీంతో మోడీ ఆగ్రహానికి గురయ్యారు. రాష్ట్ర పోలీసు అధిపతిగా ప్రమోషన్ రావాల్సిన అతడికి ఆ పదవీ దక్కనీయకుండా చేశారు.

తీస్తా సెతల్వాద్: మతోన్మాదంపై ఎనలేని పోరాటం చేస్తున్న తీస్తా సెతల్వాద్ ప్రముఖ పాత్రికేయులు, విద్యావేత్త, భారత తొలి అటార్నీ జర్నల్ ఎంసి సెతల్వాద్ మనవరాలు. గుజరాత్ నరమేధంపై కూడా రాజీలేని పోరాటం సాగిస్తున్నారు. బెస్ట్ బేకరీ కేసు, గుల్బర్గ హౌసింగ్ సొసైటీ కేసులో సాక్ష్యాధారాలు సేకరించి న్యాయస్థానాల ముందుంచుతున్నారు. సంజీవ్ భట్‌కు కూడా అండగా నిలబడ్డారు.

ఇంతటి నరమేధం సృష్టించినా మోడీకి ఎన్నికల్లో విజయానికి ఇది అడ్డురాలేదు. మతవిద్వేష దుష్ప్రభావ ప్రయోజనాలతో అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా గెలుపొందుతున్నారు. అదే మతం మత్తులో దేశ ప్రధానిని కూడా అయిపోవాలని కలలు కంటున్న ఆయనకు పరిస్థితి అంత సానుకూలంగా ఏమీ లేదు. గుల్బర్గ సొసైటీ కేసులో సుప్రీంకోర్టు విచారణ అంశాన్ని దిగువ కోర్టుకే వదిలివేయడంతోనే అగ్నిపునీతుడయ్యాడని కమలనాథులు గొప్పలు చెప్పుకుంటున్నా..అది ఆయన సచ్ఛీలతకు ఇచ్చిన తీర్పు కాదు. దిగువ కోర్టు పరిధిలో ఉందికనుక ఆ కోర్టులోనే విచారణ సాగించమని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అది. ఆ తీర్పును సానుకూలంగా మలుచుకునేందుకు నరేంద్రమోడీ పడరాని పాట్లు పడ్డాడు. పనిలో పనిగా సద్భావన దీక్షలు చేపట్టాడు. బిజెపి పార్టీ కార్యకర్తలుగా ఉన్న కొందరు ముస్లింలు అభిమానంతో తమ సాంప్రదాయ టోపీలు ధరించాల్సిందిగా మోడీని కోరితే ఆయన వాటిని తిరస్కరించి హిందూ దర్పం ఉట్టిపడేలా తలపాగా చుట్టుకొని కొత్త మత సామరస్యత చాటారు. మరోవైపు వివిధ సందర్భాల్లో ఆయనకు న్యాయస్థానాలు చుక్కలు చూపిస్తున్నాయి. ఒకప్పుడు తన సహచర మంత్రులుగా ఉన్న మాయా కొద్నానీ అరెస్టయి

తేల్చుకుందాం రా!

'నాకు నైతికత ఉంది అధికారం లేదు
నీకు అధికారం ఉంది నైతికత లేదు
నీకు నీవెంతో..నాకు నేనంతే
రాజీ పడే ప్రశ్నేలేదు
న్యాయపోరాటం మొదలైంది
తేల్చుకుందాం రా..
నా వద్ద సత్యముంది బలగం లేదు
నీకు బలగముంది సత్యం లేదు
నీకు నీవెంతో ..నాకు నేనంతే
రాజీ ప్రశ్నేలేదు
న్యాయపోరాటం మొదలైంది
తేల్చుకుందాం రా..
నీవు నన్ను చితకబాదొచ్చు
నేను పోరాడతాను
నా ఎముకలు విరగ్గొట్టొచ్చు
నేను పోరాడతాను
నన్ను సజీవ సమాధి చేయొచ్చు
నేను పోరాడతాను
తుదిశ్వాస విడిచేదాకా
పోరాడతాను
అభాండాలతో నీవు నిర్మించిన అసత్యకోటను
కూల్చేదాకా
నీవు కొలుస్తున్న సైతానును
నా సత్యదేవత నేలమట్టం చేసేదాకా
దేవుడు నిన్ను కరుణించుగాక
సత్యమేవ జయతే"

- సంజీవ్‌భట్

(నరేంద్ర మోడీకి సంజీవ్‌భట్ రాసిన లేఖాస్త్రం నుంచి)

కోటి రూపాయలు కాలదన్నిన కర్కారే

ముంబయి ఉగ్రవాద నిరోధక సంస్థ (ఏటిఎస్) అధినేతగా హేమంత్ కర్కారే పనిచేశారు. ఉగ్రవాదులంటే కేవలం ముస్లింలే కాదంటూ మాలెగావ్ బాంబు పేలుళ్ల కేసులో సమగ్ర దర్యాప్తు సాగించి కాషాయ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటారు. ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పి వంటి కాషాయ సంస్థలతో ప్రత్యక్ష సంబంధాలున్న నేతలను ఈ కేసులో అరెస్టు చేశారు. చివరకు 2008లో నవంబర్ 26న ఉగ్రవాదులు ముంబయిలో సృష్టించిన నరమేధంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసారు. మాలెగావ్ కేసు విచారణ సందర్భంలో కర్కారేపై ... సహచర కాషాయ నేతలతో పాటు ఆరోపణలు గుప్పించిన నరేంద్ర మోడీ కర్కారే మృతి పట్ల సంఘీభావం ప్రకటించి గొప్ప పేరు పొందాలని తహతహలాడారు. కర్కారే కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందజేసేందుకు యత్నించగా కర్కారే భార్య కవితా కర్కారే తిరస్కరించారు. 'రాజకీయ పరామర్శలు మాకొద్దు' అంటూ మతోన్మాద మోడీ మోహం మీద కొట్టారు. బిజెపి సీనియర్ నేత అద్వానీ సహా రాజకీయ నేతలు తమను పరామర్శించేందుకు ఆమె నిరాకరించారు.



కవితా కర్కారే



పదవి పోగొట్టుకున్నారు. గోద్రా అనంతర మత ఘర్షణలకు సంబంధించి ఆమెకు ఈ శాస్తి జరిగింది. అలాగే ఆయన ప్రభుత్వంలో హోంశాఖ సహాయ కార్యదర్శిగా ఉన్న అమిత్‌షా సోహ్రాబుద్దీన్, ఆయన భార్య కేసర్‌బీని, వారి మిత్రుడు తులసీరాం ప్రజాపతి హత్య కేసులో అరెస్టయి ప్రస్తుతం బెయిల్‌మీద గడుపుతున్నారు. ఇటీవలే 2002 గోద్రా అనంతరం జరిగిన సర్దార్‌పురా దారుణకాండ (33 మందిని సజీవ దహనం చేశారు) లో స్పెషల్ కోర్టు 73 మంది నిందితుల్లో 31 మందిని దోషులుగా తేల్చింది. వీరికి జీవిత ఖైదు వేశారు. న్యాయవ్యవస్థ మీద ప్రజల విశ్వాసాన్ని ఈ తీర్పు పెంపొందిస్తుందంటూ తీస్తా సెతల్వాద్ ఈ తీర్పును కొనియాడారు. 2002లో ఫిబ్రవరి 27న సమావేశం నిర్వహించినట్లు సంజీవ్ ఆరోపిస్తున్నారు. ఆ సమావేశం తర్వాత వివిధ పోలీసు స్టేషన్ల రోజ్‌నాంచా (జనరల్ డైరీ) లోని వివరాలను బయటపెడితే విషయం తెలిపోతుంది. కానీ ఆ విషయాలను మోడీ సర్కారు బయటపెట్టడం లేదు. ఆవిధంగా సంజీవ్ భట్ సవాలును స్వీకరించి మోడీ తన మీద ఉన్న మచ్చను తొలగించుకునే అవకాశమున్నా వినియోగించుకోవడంలేదు. మానవ హక్కులను ఖననం చేసి తాను సాధిస్తున్న శాసన విజయాలనబడే మేలి ముసుగుతో అతని మతోన్మాద ముఖాన్ని ఏమాత్రమూ కప్పివుంచలేదు. మతోన్మాద విజయానందంలో బీరాలు పోతున్న నరేంద్ర మోడీపై ఏదో ఒక రోజు సత్యం విజయం సాగిస్తుందని సంజీవ్ భట్ నమ్మకం. సత్యం కోసం పోరాడుతున్న సంజీవ్‌భట్ విజయం సాధిస్తారనే ఆకాంక్షిద్దాం.

★

గుజరాత్ మారణకాండ టైమ్‌లైన్

2002 ఫిబ్రవరి 27 : గోద్రాలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఎస్-6 బోగీని అల్లరిమూకలు తగులబెట్టడంతో 59 మంది చనిపోయారు. 1500 మందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

ఫిబ్రవరి 28 - మార్చి 31, 2002 : గుజరాత్‌లో నరమేధం కొనసాగింది. ఎక్కడపడితే అక్కడ ముస్లింలు, ఇతర మైనార్టీలపై దాడులు జరిగాయి. 1200 మంది దాకా అమాయక ప్రజలు హత్యకు గురయ్యారు. వందలాది ప్రార్థనా స్థలాలు నేలమట్టమయ్యాయి.

మార్చి3, 2002 : గోద్రా రైలు తగులబెట్టిన ఘటనపై ఉగ్రవాద నిరోధక ఆర్డినెన్స్ (పోటో) కింద కేసు నమోదైంది.

మార్చి 6, 2002 : గుజరాత్ ప్రభుత్వం గోద్రా రైలు ఘటన, తర్వాత మారణకాండపైన దర్యాప్తు చేసేందుకు కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ చట్టం కింద దర్యాప్తు కమిషన్‌ను నియమించింది.

మార్చి 9,2002 : నిందితులందరిపైనా ఐపిసి 120 బి నేరపూరిత కుట్ర కేసును పోలీసులు నమోదు చేశారు.

మార్చి 25, 2002 : కేంద్ర ప్రభుత్వ జోక్యంతో పోటో కేసును ఎత్తివేశారు.

మే 27, 2002 : 54 మందిపై ఛార్జిషీట్ నమోదు చేశారు.

ఫిబ్రవరి 18, 2003 : పార్లమెంటు ఆమోదంతో పోటో పునరుద్ధరించడంతో గోద్రా నిందితులపై మళ్లీ ఈ చట్టం కింద కేసు తిరగతోడారు.

నవంబర్ 21, 2003 : గోద్రా రైలు తగులపెట్టిన కేసు సహా అన్ని మత ఘర్షణల కేసుల జ్యుడీషియల్ విచారణపైనా సుప్రీం కోర్టు స్టే విధించింది.

సెప్టెంబర్ 4, 2004 : ఆర్జెడి నేత లాలూ ప్రసాద్‌యాదవ్ రైల్వేమంత్రిగా ఉన్న నాటి ఘటనపై కేంద్ర మంత్రిమండలి కొన్ని సందేహాలు లేవనెత్తడంతో సుప్రీంకోర్టు మాజీ జడ్జి యుసి బెనర్జీ నేతృత్వంలో ఓ కమిటీని నియమించారు.స

సెప్టెంబర్ 21 , 2004 : పోటోపై మరోమారు సమీక్షించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

జనవరి 17, 2005 : యుసి బెనర్జీ ప్రాథమిక నివేదిక సమర్పించారు. రైలులోని ఎస్-6 బోగీ ప్రమాదం కారణంగానే తగలబడి వుండవచ్చని పేర్కొంది. బయట వ్యక్తులెవరూ దీనిని తగులబెట్టలేదని నివేదించింది.

మే16, 2005 : యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పోటో చట్టాన్ని రద్దు చేసింది.

అక్టోబర్13, 2006 : యుసి బెనర్జీ కమిటీ నియామకం చెల్లదని గుజరాత్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. నానావతి - షా కమిషన్ దర్యాప్తు చేస్తుండగా బెనర్జీ ఇచ్చిన దర్యాప్తు నివేదిక చెల్లదని పేర్కొంది.

మార్చి26 , 2008 : గోద్రా ఘటన, అనంతర మారణకాండకు సంబంధించిన కేసులపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించింది.

సెప్టెంబర్ 18, 2008 : నానావతి కమిషన్ తన నివేదిక అందజేసింది. గోద్రా ఘటన ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినది, ఓ అల్లరిమూక తగులబెట్టిందని నివేదిక ఇచ్చింది.

ఫిబ్రవరి 12, 2009 : గోద్రా కేసులో పోటో చెల్లదన్న పోటో సమీక్ష కమిటీ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది.

ఫిబ్రవరి 20, 2009 : గోద్రా, ఇతర మతకలహాల కేసుల విచారణపై విధించిన స్టేను సుప్రీం ఎత్తివేసింది. సిట్‌కు సిబిఐ మాజీ డైరెక్టర్ ఆర్‌కె రాఘవన్ నేతృత్వం వహించినప్పటి నుంచి విచారణ వేగం పుంజుకుంది.

జూన్ 1, 2009 : గోద్రా రైలు ఘటనపై సబర్మతి కేంద్ర కారాగారంలో విచారణ మొదలైంది.

మే 6, 2010 : గోద్రా సహా తొమ్మిది సున్నితమైన కేసుల్లో తీర్పు వెలువరించొద్దంటూ విచారణ కోర్టుకు సుప్రీం నిర్దేశించింది.

సెప్టెంబర్ 28, 2010 : విచారణ తుదకు చేరింది. సుప్రీం స్టే విధించినందున తీర్పు వెలువడలేదు.

జనవరి 18, 2011 : తీర్పులు వెలువరించడంపై విధించిన స్టేను సుప్రీం ఎత్తివేసింది.

ఫిబ్రవరి 22, 2011 : గోద్రా ఘటనలో 63 మంది నిందితుల్లో 31 మందిని కోర్టు దోషులుగా తేల్చింది.

ఏప్రిల్ 22, 2011 : గోద్రా అనంతర మారణకాండలో మోడీకి సంబంధముందంటూ సీనియర్ పోలీసు అధికారి సంజీవ్ భట్ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.

సెప్టెంబర్ 27, 2011 : గుజరాత్ హైకోర్టులో సంజీవ్‌భట్ మరో అఫిడవిట్ దాఖలు చేశారు.

సెప్టెంబర్ 30, 2011 : సంజీవ్ భట్‌ను ఓ చిన్న కేసులో అరెస్టు చేశారు.

అక్టోబర్ 17, 2011 : సంజీవ్ భట్ విడుదలయ్యారు.



మనిషి తన కోసం తాను జీవిస్తాడు. కానీ ఈ సృష్టిలోని ఎన్నెన్నో జంతువులు, పక్షులు తమ కోసం కాక, మనుషుల కోసం జీవిస్తున్నాయి. మరణిస్తున్నాయి. అలా వారికోసం ఆత్మార్పణం చెయ్యమని ఆ జీవులను ఎవరూ శాసించలేదు. శపించలేదు. అయినా మనిషి తన ఉనికి కోసం, తన రక్షణ కోసం, తన ఆహారం కోసం, వినోదం కోసం, ఆధిపత్యం కోసం జంతుజాలాన్ని బంధించాడు. తన స్వార్థానికి వాడుకుంటున్నాడు. వాటికీ ప్రాణముందని, నొప్పి పుడుతుందని, హక్కులున్నాయని మర్చిపోతున్నాడు. జంతువుల హక్కుల దినోత్సవం సందర్భంగా మూగ రోదన.

మూగ రోదన

మనకు ఏ చిన్న కష్టం వచ్చినా, నష్టం జరిగినా వెంటనే గగ్గోలు పెడతాం. ఆందోళనలు, ధర్నాలు, న్యాయ పోరాటాలు చేసేస్తాం. హక్కుల రక్షణ కోసం ఉద్యమాలు చేస్తాం. పత్రికలకెక్కుతాం. పతాక శీర్షికలవుతాం. తమకూ కొన్ని హక్కులున్నాయని, తమకే తెలియని ఆ జీవాలను చూస్తుంటే గుండె చెరువైపోతుంది. అవి పడుతున్న బాధలు, చేస్తున్న కష్టం, అనుభవిస్తున్న హింస చూస్తుంటే మనసు వికలమైపోతుంది.

సృష్టిలో ప్రతి మనిషికి జీవించే హక్కు ఉంది. ఒక జీవి ప్రాణాలను హరించడానికి కాని, హింసించడానికి కానీ మరో జీవికి హక్కులేదు. అడవుల్లో చిన్న జంతువులను పెద్ద జంతువులు బాధించడం, చంపడం జరిగితే జరగొచ్చు. దానిని ఆపడం ఎలాగూ మన చేతిలో లేదు. కానీ అన్ని జీవులలో ఉత్తముడనని, మహా మేధావినని విర్రవీగే మనిషి, నోరు లేని మూగ జీవాల పట్ల నిర్దయగా వ్యవహరిస్తూ, వాటిని హింసించడం, చంపడం, అన్యాయం, అనాగరికం. ఒక జీవి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదు. మనకు రక్షణను, ఆహారాన్ని, ఆరోగ్యాన్ని, జీవనాధారాన్ని ఇచ్చే మూగజీవాల పట్ల కృతజ్ఞతాభావంతో, పూజనీయ భావంతో మెలగడం మన విధి.

జంతువుల యొక్క స్వేచ్ఛాస్వాంతంత్ర్యాల కోసం, జంతువుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన 'సాధు టి.ఎల్.వాస్వాని' జయంతి అయిన నవంబర్ 25వ తేదీని జంతు ప్రేమికులు, జంతు సంరక్షణా సంస్థలు "జంతువుల హక్కుల దినం"గా జరుపుకుంటున్నారు. మనుషుల వల్ల జంతువులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలిగినా, అది వాటి స్వేచ్ఛను హరించినట్లేనని, వాటి హక్కును కాలరాసినట్లేనని జంతు సంక్షేమ సంస్థలు భావిస్తున్నాయి. జంతువుల హక్కుల దినమైన నవంబర్ 25న, మాంసాన్ని తినకుండా "నో మీట్ డే" పాటించాలని సంస్థలు, జంతు ప్రేమికులు కోరుతున్నారు. జంతువుల హక్కుల దినాన్ని పురస్కరించుకుని, వాటి హక్కుల గురించి, వాటి పట్ల మన బాధ్యతల గురించి, ఒకసారి సింహావలోకనం చేసుకుందాం.

జంతువులతో బంధం ఈనాటిదికాదు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు పడకపోతే ఆవుపాలు పడతారు. చనిపోయిన తర్వాత కర్మకాండలకు కూడా పాలు వాడతారు. నిద్ర లేవగానే 'బెడ్‌కాఫీ' కి పాలు కావాలి. రాత్రి చక్కటి నిద్ర కోసం గ్లాసుడు గోరువెచ్చటి పాలు తాగుతారు. అంటే, మనం పుట్టినప్పటినుండి చనిపోయే వరకు, ఉదయం లేచింది మొదలు, రాత్రి నిద్రపోయేవరకు పాలపైన అంటే జంతువులపైన ఆధారపడుతున్నాం. ఈ మధ్యలో పెరుగు, నెయ్యి, స్వీట్లు, కొన్ని ప్రత్యేక వంటకాలకు, పూజలకు, శుభకార్యాలకు, అశుభకార్యాలకు... ఇలా అన్నింటికీ పాలు (జంతువులు) కావాల్సిందే. మనం తినే గుడ్లు, చికెన్, మటన్... వీటన్నింటికీ గొర్రెలు, మేకలు, పందులు, కుందేళ్లు, కోళ్లు, బాతుల పైన ఆధారపడుతున్నాం. ఇంటి కాపలాకు కుక్కలను వినియోగిస్తాం. నేర పరిశోధనలలో కుక్కల పాత్ర చాలానే ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. మత్తు పదార్థాల వంటి వాటిని వాసనతో గుర్తించడానికి పందులను కూడా వినియోగిస్తారు. వ్యవసాయానికి, బండ్లు లాగడానికి ఎద్దులు, గుర్రాలు వుపయోగిస్తారు. మంచుకొండల్లో మనుషులను చేరవేయడానికి గుర్రాలు, ఇతర జంతువులను వినియోగిస్తారు. పరిశోధనలకు జంతువులు కావాలి. గంగిరెద్దుల ఆటలో జీవనం సాగిస్తున్న వారూ ఉన్నారు. సర్కస్ ప్రదర్శనల్లో ఎన్నెన్నో జంతువులను, పక్షులను వినియోగిస్తారు. విదేశాల్లో వృద్ధులకు, వికలాంగులకు సహాయం చెయ్యడానికి, జంతువులకు తగిన శిక్షణ ఇచ్చి వాటిని అమ్ముతూ ఉంటారు. పూర్వకాలంలో యుద్ధాలలో గుర్రాలు, ఏనుగులను వాడేవారు. ఇలా చెప్పుకుంటూ పోతే అంతే ఉండదు. ఏ రకంగా చూసినా, జంతువులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మనలో అంతర్భాగం అయిపోయాయి. మన జీవితంలో మమేకం అయ్యాయి. సూటిగా చెప్పాలంటే మనిషి జంతువులపైన ఆధారపడి ఉన్నాడు తప్ప జంతువులు మనిషిపై ఆధారపడి లేవు. వాటి బతుకు అవి స్వేచ్ఛగా బతికి, వాటి ఆహారం సమకూర్చుకోగలవు. కానీ మనుషులందరికీ ఆ శక్తి



లేదు. అందుకే కీకారణ్యం నుండి జనారణ్యానికి జంతువులను తరలించాడు. పెరట్లో, ఇంటి ముంగిట్లో వాటిని బంధించాడు. అయినా మనిషిని కొంతవరకు మన్నించొచ్చు. కానీ వాటి సహాయంతో బతుకుతూ కూడా, వాటి పట్ల కనీస కరుణ, ప్రేమ చూపించకుండా, హింసించేవారు మాత్రం క్షమార్హులు కాదు. అలాంటి వారిని శిక్షించడానికి కొన్ని జంతు చట్టాలు కూడా ఉన్నాయి. 1972లో వన్యప్రాణుల సంరక్షణా చట్టం ఆవిర్భవించింది. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణులను వేటాడడమే కాదు, వాటిని పట్టుకుని బంధించడం కూడా నేరమే. రకరకాల అవసరాల కోసం, అరణ్యాలు క్రమక్రమంగా అంతరిస్తున్నాయి. అది జంతువులకు ముప్పుగా మారింది. బొగ్గు కోసం, కట్టెల కోసం అడవుల్లో కార్చిచ్చు పెట్టి, జంతువులను బాధ పెట్టేవారు, దంతాల కోసం, చర్మాల కోసం, స్మగ్లింగ్ కోసం జంతువులను చంపేవారు ఎక్కువయ్యారు. వీళ్ల బారి నుండి కాపాడడానికి చాలా రాష్ట్రాలు అభయారణ్యాలను ప్రకటించి, జంతువులను రక్షించే ప్రయత్నం చెయ్యడం హర్షించదగ్గ విషయం. అయినా కూడా జంతువులకు పూర్తి రక్షణ లభించక తిప్పలు తప్పడం లేదు.

ఇక పెంపుడు జంతువుల పరిస్థితి

అడవి జంతువుల కష్టాలు అలా ఉంటే, పెంపుడు జంతువుల పరిస్థితి మరోలా ఉంది. రకరకాల కారణాల వల్ల వాటికి సరిపడా మేత ఇవ్వకపోవడం కూడా చూస్తున్నాం. జబ్బు పడితే, సరైన వైద్యం కానీ, కనీస విశ్రాంతి కానీ అందించేవారు చాలా తక్కువ. గొర్రెలు, మేకల పరిస్థితీ అంతే. ఉత్పత్తి తగ్గిపోగానే కోతకి అమ్మేస్తుంటారు. పశువులను రవాణా చేసేటప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలు ఉన్నా, చాలామంది వాటిని పాటించడం లేదు. కోళ్లను తలకిందులుగా వేలాడదీసి తీసుకువెళ్లడమూ తప్పే. ఎడ్లబండి, గుర్రపు బండ్ల పైన అధిక బరువులు వెయ్యకూడదు. ఇంటి కుక్కలను స్వేచ్ఛగా తిరగకుండా, ఎక్కువ సమయం గొలుసులతో కట్టి ఉంచడం నియమాలకు విరుద్ధం. వ్యాపార దృష్టితో హానికరమైన హార్మోన్లు, రసాయనాలను వాడడం వల్ల వాటి ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఇవన్నీ పెంపుడు జంతువుల హక్కులను హరించడమే అవుతుంది. 1960 సంవత్సరంలో పెంపుడు జంతువులను హింసించకూడదని ప్రభుత్వం చట్టం చేసింది.

పిట్టపోరు

రోడ్లను వెడల్పుగా చేసే ప్రక్రియలో భాగంగా, రహదారుల పక్కనున్న చెట్లను కొట్టివెయ్యడం వల్ల ఏళ్ల తరబడి పక్షులకు నివాసం కల్పిస్తున్న ఆవాసాలు నేలమట్టమవుతున్నాయి. 'గూడు లేని పక్షి' అనే మాట నిజమవుతుంది. ఇక పట్టణాలు, నగరాల్లో వాడే హైమాస్ట్ విద్యుత్ దీపాలు, ఆ పరిసర చెట్లపై విశ్రాంతి తీసుకునే పక్షులకు అసౌకర్యం కలిగిస్తున్నాయని జంతు ప్రేమికులు వాపోతున్నారు. ఉద్యానవనాలు, చెట్లు ఉండే ప్రాంతాలలో హైమాస్ట్ విద్యుత్ దీపాల ఎత్తును తగ్గించాలని జంతు సంక్షేమ సంస్థలు కోరుతున్నాయి. బర్డ్ ఫ్లూ వంటి వ్యాధులు ప్రబలినప్పుడు, తప్పనిసరి పరిస్థితిలో కోళ్లను సంహరించాల్సి వచ్చినప్పుడు కూడా, ముందుగా వాటికి మత్తుమందు ఇచ్చి, ఆ తర్వాతే చంపే విధంగా పశు సంవర్థక శాఖ చర్యలు తీసుకుంటుంది.

స్వచ్ఛంద సంస్థలు

నోరులేని మూగ జీవాలకు స్వేచ్ఛ, సంరక్షణ కల్పించడానికి అనేక సంస్థలు నడుం బిగించడం అభినందనీయం. పీపుల్స్ ఫర్ ఏనిమల్స్, జీవ రక్షా సమితి, జీవ బంధు, బ్లూ క్రాస్ వంటి సంస్థలు జంతువుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం, రక్షణ కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు, ఉద్యమాలు నిర్వహించడం వల్ల జంతువుల బాధలకు కొంతయినా ఉపశమనం కలుగుతోంది. జంతు సంరక్షణా చట్టాల అమలుకు ఈ సంస్థలు పాటుపడుతున్నాయి, పోరాడుతున్నాయి. ఫలితంగా సర్కస్ కంపెనీలో ఆడించే అనేక జంతువులు ఈనాడు బయటపడగలిగాయి. చాలా కాలంగా సర్కస్‌లో ఉండిపోవడంతో, స్వయంగా ఆహారం సంపాదించుకునే శక్తి కోల్పోయిన జంతువులకు పునరావాసాలు కల్పించడంలో, చురుకుగా ఉండే జంతువులను అడవుల్లో స్వేచ్ఛగా వదిలే విషయంలో, మిగిలిన వాటిని జంతు ప్రదర్శన శాలలకు తరలింపజేసే విషయంలో పై సంస్థల చొరవ ఎంతో ఉంది. ఆగ్రా ప్రాంతంలో ఎలుగుబంట్లను బంధించి, ఆడించి పొట్టపోసుకునే అలవాటు కొందరికి ఉంది. ఆ ఎలుగుబంట్లను కూడా చాలా వరకు స్వేచ్ఛ కలిగేలా జంతుప్రేమికులు చెయ్యగలిగారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, ఇతర జిల్లా అధికారుల బృందం, జంతు సంరక్షణను చేపట్టే అవకాశం కలిగింది.

ఎన్ని చట్టాలొచ్చినా, మనిషి పరివర్తన చెందనంతవరకు పెద్దగా ప్రయోజనం వుండదు. ప్రేమ, జాలి, కరుణతో జంతువులను సంరక్షించగలిగితే చాలా సంతోషం. మన జీవనానికి ఎన్నో రకాలుగ సహకరిస్తున్నందుకు, కనీసం స్వార్థంతో అయినా జంతువులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఎందుకంటే, అవి జీవిస్తేనే మనం జీవించగలుగుతాం.

- డా॥ఎం. కోటేశ్వరరావు,
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, కరీంనగర్.

జంతు హింసా నివారణా చట్టాలు

- రోజుకు 9 గంటలకు మించి పశువులను పనిలో ఉంచకూడదు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు పనికి వినియోగించకూడదు.
- పశువులకు విశ్రాంతి ఇవ్వకుండా, వరుసగా 5 గంటలు పని చేయించకూడదు.
- 37 డిగ్రీల సెంటీగ్రేడ్ (99 డిగ్రీల ఫారెన్ హీట్) ఉష్ణోగ్రత మించిన ప్రదేశాల్లో, మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు పశువులను ఏ పనికీ వాడకూడదు.
- పశువులను తోలడానికి ముల్లు కర్ర కాని, బాధ కలిగించే ఏ ఇతర సాధనం కాని వాడకూడదు.
- అనారోగ్యంతో ఉన్న పశువులను పనికి వినియోగించకూడదు.
- విశ్రాంతి సమయంలో తగిన నీడ, నీరు, మేత తప్పనిసరిగా ఇవ్వాలి.
- లైసెన్స్ ఉన్నవారితోనే పశువులకు నాడాలు వేయించాలి. నాడాలు లేకుండా పశువులను పనికి వాడకూడదు.
- బండి బరువు సర్టిఫికెట్‌ను విధిగా పొందాలి.
- గరిష్ట బరువు మించినా, నిబంధనలు ఉల్లంఘించినా బండి యజమానిపై పోలీసులు నేరం మోపి, కోర్టుకు తరలించి, శిక్ష విధించే అధికారం ఉంది. నేరం రిజిస్టర్ చేసే ముందు దగ్గర్లోని వే బ్రిడ్జి దగ్గర తూకం వేయించి, కేస్ నమోదు చేసే అధికారం పోలీసులకు సంబంధిత అధికారులకు ఉంది.
- పశువుల రవాణాలో నిర్దేశించిన నిబంధనలు తప్పక పాటించాలి.



వికాసం



కల్తీ... ఇక్కడ వుంది. అక్కడ లేదు. అని లేదు. సర్వత్రా కనిపిస్తుంది. పాలు, నీళ్లు, ఉప్పు, పప్పు, నూనె, నెయ్యి, రవ్వ, పిండి...ఇలా ఎందులో చూచినా దర్శనమిస్తుంది. అయితే మోసాన్ని గుర్తించలేనంత తెలివిగా చేసేయడం ఇక్కడ ప్రత్యేకత. అందుకోసం అందుబాటులో వున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పుష్కలంగా ఉపయోగించుకుంటున్నారు. పాపంపుణ్యం సంగతి గాలికి వదిలేసే కల్తీరాయుళ్లకు పైసలు బానే ముట్టినా వినియోగదారులకు మాత్రం డబ్బూ పోయి శనీ పట్టె చందమౌతుంది. కల్తీ సరకు వాడి రోగాలబారిన పడుతున్నారు. మరి కల్తీని ఎలా చేస్తారు? వాటివల్ల మనకు కలిగే నష్టాలేంటి? మోసాన్ని గుర్తించడం ఎలా? వంటి వివరాలు తెలుసుకుందామా!

కల్తీ కబుర్లు

- సి.వి. సర్వేశ్వరశర్మ
ఫోన్ నెం: 9866843982
sarma.chavali@gmail.com

ఆహార పదార్థాల కల్తీ అనేది చాలా తీవ్రమైన విషయం. నిరంతరం పొంచి వుండే ప్రమాదం. ఈ కల్తీలకు కారణం నైతిక విలువలు, మనిషి బుద్ధి కలుషితం కావడమే అనేది సర్వత్రా వినిపిస్తున్న ఆవేదన.

విచిత్రం ఏమిటంటే మనం నిత్యం వాడే వంటనూనెల్లో కుక్క కొవ్వు కలుపుతున్నారన్న విషయం బహుశా ఎవరి ఊహకూ అంది ఉండదు. మహారాష్ట్ర థానే పట్టణంలోని ఒక కర్మాగారం వీధి కుక్కల నుండి రిఫైన్డ్ ఆయిల్ తీస్తోంది. ఈ శునకాల నుండి తీసిన ఆయిల్‌తో కల్తీ చేసిన వంటనూనెలను గుజరాత్, కర్నాటక, రాజస్థాన్ నుండి మాత్రమే గాక మన రాష్ట్రం నుండి కూడా కొంతమంది కొనుగోలు చేస్తున్నారట.

కనీకనబడకుండా, మెల్లమెల్లగా ఆరోగ్యాన్ని, అందాన్ని అంతం చేస్తున్న ఈ కల్తీ గురించి చాలామంది పట్టించుకోక పోవడం ఆశ్చర్యం. అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో శృతిమించి క్రిమి సంహారక మందులు వాడడం వల్ల అవి మన ఆహార పదార్థాల్లో చేరి ఆరోగ్యాన్ని దెబ్బదీస్తున్నాయి. దీనికి కల్తీ తోడవుతోంది. వీటి ఫలితంగా భవిష్యత్తులో ఎటువంటి విపత్తులు ఎదుర్కోవలసి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.

ఆశ దురాశగా మారడం, ప్రతి పదార్థానికి ప్రత్యామ్నాయం కనుక్కోవాలనే తపన పెరిగిపోవడం వంటి కారణాలు కల్తీ పెరగడానికి దోహదపడుతున్నాయి.

అనాదిగా ఉంది...

కల్తీ చేయడం అనేది అనాదిగా ఉంది. వినియోగదారులకు కల్తీ విషయంలో సరైన అవగాహన లేక ఈ కల్తీ వ్యవహారం నిరాఘాటంగా సాగుతోంది. కల్తీ వ్యాపారులకు ప్రజల ప్రాణాల కన్నా కాసులే ముఖ్యం.

లాభాపేక్ష, ఉత్పత్తులు పరిమితంగా వుండడం, అధిక ధరలు, కల్తీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో వుండడం, రంగులు కలిగిన ఆహార పదార్థాలను వినియోగదారుడు డిమాండ్ చేయడం వంటి అనేక అంశాలు కల్తీకి కారణాలుగా వున్నాయి. దీనివల్ల వ్యాపారుల అక్రమార్జన పెరిగిపోతుండగా వినియోగదారులు అన్ని విధాల దోపిడీకి గురౌతున్నారు.

ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో ఆహార కల్తీ ఎక్కువగా జరుగుతోంది. మధ్యప్రదేశ్‌లో విస్తారంగా పండిస్తున్న 'కేసరిపప్పు' మూలంగా ఆ రాష్ట్రంలో ఎంతోమంది కాళ్లకు పక్షవాతం వచ్చి బాధపడ్డారు.

వ్యాపారులు ఈ కేసరిపప్పును శనగపప్పు, కందిపప్పులతో కలిపి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి మొదలుపెట్టారు. దీనివల్ల ప్రజల కాళ్లకు రోగాలు వస్తాయని భారతీయ పోషకాహార సంస్థ హెచ్చరించడంతో ఈ కల్తీ జోరు కొంత తగ్గింది.

వినియోగదారులను ఆకర్షించేందుకు కొందరు వ్యాపారులు పప్పు దినుసులు, కాయగూరలు, తీపి పదార్థాలు, పానీయాలు మొదలైన వాటిలో హానికలిగించే రంగులు ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కల్తీ సారా తాగడం వల్ల ప్రతి సంవత్సరం అనేకమంది మరణిస్తున్నట్లు తరచూ మనం వార్తాపత్రికల్లో చూస్తున్నాం.

గతంలో ఢిల్లీలో కల్తీ ఆవనూనె వాడకం కారణంగా ఎంతోమంది చిన్నారులు మృత్యువాత పడ్డారు. బ్రహ్మదండి విత్తనాల నుండి తీసిన నూనెను ఆవనూనెలో, వేరుశనగ – నువ్వుల నూనెల్లో పామాయిల్, ఆముదం కలపడం సర్వ సాధారణం అయిపోయింది.

అపరాలు, ఇతర పప్పు దినుసులు, ఆహారధాన్యాలు, కాఫీ, టీ పొడి లాంటి వాటిలో కల్తీ అధికంగా జరుగుతోంది. కందిపప్పు, శనగపప్పులు ఆకర్షణీయంగా కన్పించేందుకు నిషేధిత కేసరిపప్పు, మెటాలిక్ ఎల్లో వంటి రంగులు కలుపుతున్నారు.

కల్తీని గుర్తుపట్టడం ఎలా?

ఆహార పదార్థాల్లో కల్తీ జరగడం వల్ల

ఆరోగ్యం మీద ప్రభావం చూపుతోంది. ఈ కల్తీలను ఎలా గుర్తుపట్టొచ్చో కొన్నింటిని తెలుసుకుందాం.

పాలు

పాలల్లో నీరు, పిండి పదార్థం, గంజి, కాస్టిక్ సోడా, ఉప్పు, పంచదార వంటివి కలుపుతున్నారు. ఆర్థికంగా నష్టం వాటిల్లడమే కాకుండా వినియోగదారుల్లో దృష్టి మాంద్యం, వికారం, వణుకు వంటి అనారోగ్యాలు వస్తున్నాయి. నున్నటి ప్రదేశంపై పాల చుక్కను వేస్తే అది పల్లం వైపుకు తెల్లని మ రకను చేస్తూ జారితే ఆ పాలు మంచివే. ఈ పాలల్లో టించర్ అయోడిన్ చుక్కలు కొన్ని వేయాలి. పాలు నీలం రంగుకి మారినట్లయితే ఆ పాలల్లో గంజి కలిసినట్లు. పాలు కాఫీ రంగులోకి మారితే అవి మంచివి.

నెయ్యి, వెన్న

వనస్పతి, ఇతర కొవ్వు పదార్థాలు కలిపి కల్తీ చేస్తారు. ఈ కల్తీ వల్ల వినియోగదారులకు జీర్ణకోశ వ్యాధులు వస్తాయి.

కల్తీని గుర్తించేందుకు ఒక చెమ్చాడు నెయ్యిలో (వెన్నలో) ఒక చెమ్చాడు గాఢ హైడ్రోక్లోరికామ్లాన్ని కలపాలి. దీనికి పంచదార నీళ్లు ఒక చెమ్చాడు కలపాలి. మిశ్రమాన్ని బాగా కలిపినప్పుడు అది ఎరుపు రంగులోకి మారితే వనస్పతి కల్తీ చేశారని గమనించొచ్చు.





నూనె

వేరుశనగ, నువ్వుల నూనెల్లో పిచ్చి కుసుమ నూనెను, ముడి పత్తిగింజల నూనె, ఖనిజ తైలాలను కల్తీ చేస్తారు. దీనివల్ల వాడకందారులకు కంటి చూపు పోవడం, గుండె జబ్బులు, జలోదరం వంటివి వస్తాయి. ఒక చెమ్చాడు వేరుశనగ నూనెలో ఒక చెమ్చాడు గాఢ నత్రికామ్లం బాగా కలిపి రెండు నిమిషాల తర్వాత గమనిస్తే పసుపు, నారింజ, ఎరుపు, ఇటుక రాయి రంగుల్లో ఏది కన్పించినా పిచ్చి కుసుమ నూనె కల్తీ జరిగిందని తెలుసుకోవచ్చు.

కారం, ధనియాలపొడి, పసుపు

వీటిలో రంపపు పొట్టు, మెత్తటి తవుడు కలిపి కల్తీ చేస్తారు. ఈ పొడిని కొద్దిగా నీటిలో వేస్తే కల్తీ నీటిపైకి తేలుతుంది. ఈ కల్తీ సరుకును వినియోగించడం వల్ల రక్తహీనత, క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి.

టీ పొడి

ఇనుపరజను, వాడేసిన టీ పొడికి రంగు కలిపి కల్తీ చేస్తారు. దీనివల్ల కడుపునొప్పితో పాటు చిన్న పేగులకు హాని జరుగుతుంది. ఈ టీ పొడిని కాగితం మీద వేసి అయస్కాంతంతో కదిపితే ఇనుప రజను దానికి అంటుకుంటుంది. అందులో వాడేసిన టీ పొడి ఉంటే నీటిలో కలపగానే ఆ నీటికి గోధుమరంగు వస్తుంది.

శనగపిండి

ఇందులో కేసరిపిండిని కలుపుతారు. ఇలాంటి కల్తీ సరుకు ఉపయోగించినవారికి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కొద్ది శనగపిండిలో కొన్ని చుక్కలు విలీన హైడ్రోక్లోరికామ్లం వేసి ఉడికించాలి. దాని రంగు గులాబీ నుండి ఎరుపుకు మారితే కల్తీ జరిగిందని నిర్ధారణ అయినట్లే.

తేనె

దీనిని నీరు లేదా బెల్లం పాకంతో కల్తీ చేస్తారు. దీనిని కొనుగోలు చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోతారు. కల్తీతేనెను కుక్కముందు పెడితే దాన్ని కుక్క నాకేస్తుంది. కల్తీ కాని తేనెను కుక్క ముట్టదు.

ఉప్పు

చివరకు ఉప్పులోకూడా సుద్దపొడి, తెల్లరాళ్లు కలిపి కల్తీ చేస్తున్నారు. ఇటువంటి ఉప్పు వాడితే జీర్ణకోశవ్యాధులు వస్తాయి. ఈ ఉప్పును నీటిలో వేస్తే నీటిలో కరుగక నీటి కిందికి కల్తీ దిగిపోతుంది.

కల్తీపై నిఘా ప్రభుత్వానిది మాత్రమే కాదు. ప్రజలది కూడా. అందరూ కలిసి కట్టుగా ఈ కల్తీ వ్యవహారాన్ని తరిమికొట్టాలి. లేకపోతే స్వచ్ఛమైన ఆహారపదార్థాలు తెల్ల కాగితంపై రాసిన అక్షరాల్లో కన్పిస్తాయి తప్ప ఎవరింట్లోనూ ఉండవు. ★







త్రిభుజాలెన్ని?

పిల్లలూ... పై బొమ్మలో మొత్తం ఎన్ని త్రిభుజాలున్నాయో లెక్కపెట్టి చెప్పండే!

కిందికి చేరేదెలా!

బుజ్జాయిలూ...చూడండి! పైనున్న జోకర్ కిందికి వెళ్లాలంట. దారి చాలా తికమకగా ఉందని సాయం అడుగుతున్నాడు. మరి మీరేమైనా దగ్గరి మార్గం చూపిస్తారా?!





ఏమేం వున్నాయబ్బా...

పిల్లలూ.. ఏంటలా విచిత్రంగా చూస్తున్నారు? ఈ జంతువేంటి ఇలా ఉందని ఆలోచిస్తున్నారా! ఈ వింత జీవిలో మూడు ప్రాణుల శరీర భాగాలున్నాయి. అవి ఏవో మీరే చెప్పాలి. మరి రెడీనా!

8 తేడాలు ఏవి?

పిడుగులూ! కింది రెండు బొమ్మలూ ఒకేలా వున్నాయా! అలా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. అందులో 8 తేడాలున్నాయి. అవేంటో గుర్తించండి చూద్దాం. ఎన్ని తేడాలు గుర్తిస్తే మీకు అన్ని మార్కులు వచ్చినట్టు.

క్విజ్‌మాస్టర్



1. X కిరణాలను కనుగొన్నది ఎవరు?
2. సీసియమ్, రుబీడియం మూలకాలను కనుగొన్నది ఎవరు?
3. E=mc2 ప్రతిపాదించింది ఎవరు?
4. ఆక్సిజన్ మూలకాన్ని కనుగొన్నది ఎవరు?
5. ఇన్సులిన్‌ను కనుగొన్నది ఎవరు?

- అంబటి వెంకట రామిరెడ్డి,
8వ తరగతి,
గజ్జలకొండ,
ప్రకాశం.



గంధం పిట్ట

ఈ పక్షి చూడ్డానికి ఊరపిచ్చుకలా ఉన్నా దాని కంటే కొంచెం పెద్దగా ఉంటుంది. ఇది శీతాకాలంలోనే మన ప్రాంతానికి వలస వస్తుంది. ఈ జాతిలో రెండు రకాలున్నాయి. ఒకటి నల్లతల గంధం పిట్ట, రెండోది ఎర్రతల గంధం పిట్ట. నల్లతల గంధం పిట్ట ఆడపక్షి తల ఎరుపు, పసుపు కలిసిన రంగులో, ఎర్రతల గంధం పిట్ట తల బూడిద రంగులో ఉంటుంది. రెండు జాతుల్లో ఆడపక్షుల ఈకలు ఎరుపు, పసుపు రంగులో ఉంటాయి. మగపక్షుల శరీరం పసుపు రంగులో, తల నలుపు, ఎరుపు రంగులో వుంటుంది. ఇవి గుంపుగా ఎగురుతున్నప్పుడు పచ్చటి పూలు అలా గాల్లో తేలుతున్నాయా? అనిపిస్తుంది. ఆ దృశ్యం చూడ్డానికి చాలా మనోహరంగా ఉంటుంది. రెండు జాతులు కూడా గుంపుగా కలిసి పొలాల్లో తిరుగుతాయి. ఎక్కువగా తృణధాన్యపు పొలాల్లో గుంపుగా పడి ధాన్యపు కంకులను తెంపి పంటకు నష్టం చేస్తాయి. తమాషా ఏమంటే ఈ పక్షులేవీ మన దేశంలో గుడ్లు పెట్టవు. సరిగ్గా గుడ్లు పెట్టే సమయానికి పశ్చిమాసియా, తూర్పు ఐరోపా దేశాలకు వెళ్తాయి.



చుక్కలు కలిపేద్దాం

ఫ్రెండ్స్! ఇక్కడ చుక్కల్లో దాక్కున్నదేంటో కనుక్కోండి చూద్దాం. ఏంటీ... తెలియడం లేదా? అయితే 1 నుంచి 45 వరకు చుక్కలు కలిపి చూడండి.

3 తో 4

హాలో పిల్లలూ... ఇక్కడున్న అగ్గిపుల్లల్లో మూడు పుల్లల్ని కదిలించి వేరే చోట పెట్టి నాలుగు త్రిభుజాలు వచ్చేలా చేయాలి. ఏ పుల్లలు తీసి ఎక్కడ పెడితే నాలుగు త్రిభుజాలు వస్తాయో చూసి పెట్టేయండి మరి.



సుడోకు నింపేద్దాం

నేస్తాలూ.. ఇక్కడ ఓ పెద్ద బాక్సు, అందులో తొమ్మిది చిన్న చిన్న బాక్సులు ఇచ్చాం. వాటిలో కొన్ని అంకెలు కూడా ఇచ్చాం. మీరేం చేయాలంటే చిన్న బాక్సుల్లో 1 నుండి 9 వరకు అంకెలు వేయాలి. వేసిన అంకె మళ్లీ వేయకూడదు. అలా తొమ్మిది చిన్న బాక్సులు నింపేయాలి. సరేనా...

3	9				2			6
	5			8	6			
2								3
	3		7					
		1		6		8		
					1		9	
4								7
			4	3			5	
8			6				3	2

సుడోకు నింపేద్దాం:

3	9	4	1	7	2	5	8	6
1	5	7	3	8	6	2	4	9
2	8	6	9	4	5	7	1	3
5	3	8	7	9	4	6	2	1
9	4	1	2	6	3	8	7	5
7	6	2	8	5	1	3	9	4
4	1	3	5	2	8	9	6	7
6	2	9	4	3	7	1	5	8
8	7	5	6	1	9	4	3	2

3తో 4 ఎలా?:



క్విజ్ మాస్టర్ : 1.రాంట్‌జెన్, 2. రాబర్ట్, డబ్ల్యూ.బన్‌సేన్, 3.ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, 4.జెప్రియస్ట్లీ, 5.సర్ ఫ్రెడరిక్ బాంటింగ్.

త్రిభుజాలెన్ని? : 20

మాటల కోట - 77

రూపకల్పన : కొమ్మాలపాటి

1	2	3		■	4		5	6
7			■	8		■	9	
	■	■	10		■	11	■	
■	12		13	■	14			■
	15	■	16				■	17
■		18	■	19		■	20	
21	■		22	■	■	23		
24		■	25		26		■	■
	■	27		■		■	28	

అడ్డం

1. నీటిలో పుట్టినది (4)
4. ఇక్కడి సమాచారం అక్కడ... అక్కడి సమాచారం ఇక్కడ చెప్పేవారు (4)
7. లిబియా తర్వాత అమెరికా, నాటో కన్ను పడిన దేశం (3)
8. అగ్నికి... తోడైతే (2)
9. అక్క మొగుడు (2)
10. బదులు (2)
12. వెంకటేష్, కళ్యాణి స్నేహితులుగా నటించిన చిత్రం తడబడింది (3)
14. బిజెపి ఎన్నికల చిహ్నం (3)
15. 'బాగ్' తెలుగులో అటునుంచి (2)
16. గడియారం చేసే శబ్దం (4)
18. ఉక్రోషం లాంటిదే అటునుంచి (2)
19. గ్రామసింహం వత్తు పోయింది (2)
20. నల్లనిది (2)
22. ముస్లిం సోదరులు ఏడాదికోమారు చేసే యాత్ర. అటునుంచి (2)
23. వనభోజనాలు చేసే మాసం (3)
24. ఉదరం (2)
25. ఇంద్రుడే (4)
27. 'హా' తెలుగులో చెప్పండి (2)
28. భగీరదుడి మూలంగా నేలను తాకిన నది (2)

నిలువు

1. కార్తీకంలో ఈ చెట్టుకింద భోజనం చేస్తుంటారు (3)
2. గట్టు (2)
3. జయను పిలవండి (2)
4. రాజులకాలంనాటి దేశం (2)
5. రజనీకాంత్, మనీషా కొయిరాలా నటించిన చిత్రం (2)
6. సన్నగా, నాజూగ్గా ఉన్న అమ్మాయిని ఇలా వుందంటారు (3)
10. ఏనుగును నడిపేవాడు (3)
11. మన జాతీయ భాషలో ఉప్పు (3)
17. వేషం (4)
18. చాచాజీకి ప్రీతిపాత్రమైనది (2)
20. హీరో సూర్య సోదరుడు (2)
21. కిరీటము (3)
22. ఈ కుంభకోణంలోనే అద్వానీ, రాజీవ్‌గాంధీ పేర్లు వినిపిస్తాయి (3)
23. శ్మశానం (2)
26. కోస్తుంటే నీళ్లు తెప్పించేపాయ (2)

మాటలకోట - 76 జవాబు

1 శి	ఖ	2 రం	■	3 పా	వి	■	ల్లె	4 ప
రో	■	5 గం	6 డ	ము	■	7 బి	■	వ
8 జ	ష్మి	■	ప్ప	■	9 సం	శ	10 యా	లు
ము	■	11 జ	■	12 ఆ	జ్ఞ	■	మి	■
■	తు	న	హ	13 మె	■	14 త	ని	15 వి
న్ని	■	17 న	క్క	■	18 క	ల	■	స్త
19 ఉ	20 రు	ము	■	21 చి	■	22 పు	23 రా	రి
■	ణాం	■	24 న	న్నా	రి	■	జ	■
25 అం	ధ్ర	కే	స	రి	■	26 క	న్న	ము

హ్హా... హ్హా...

బంగారు బొచ్చ

ఒకటవ బిచ్చగాడు: నీకు కోటి రూపాయల లాటరీ తగిలిందనుకో. ఏం చేస్తావ్?

రెండవ బిచ్చగాడు: ముందుగా అడుక్కోడానికి బంగారు బొచ్చ కొనుక్కుంటాను.

టైమ్

బిచ్చగాడు: (సాయంవేళ) అమ్మా! బిచ్చం వేయండమ్మా!

మహిళ: ఏమయ్యా! నీకు వేళా పాళా లేదా? ఈ టైమ్‌లో ఎలా పెడతారనుకున్నావ్?

బిచ్చగాడు: అమ్మా ఏమనుకోకుండా వాచీ ఒకటి దానం చెయ్యండి. రేపటినుంచి సమయానికి వచ్చి అడుక్కుంటాను.

- సాహిల్

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను జతచేసి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
అజిమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: కె.దీపక్ చక్రవర్తి
చదువు: 5వ తరగతి
వయస్సు: 9 సం॥
స్కూలు: మార్గదర్శి హై స్కూల్
లక్ష్యం: మంచి గాయకుడు కావడం
హాబీలు: ఫుట్‌బాల్ ఆడడం
చిరునామా: కె.దీపక్ చక్రవర్తి
కేరాఫ్: మార్గదర్శి హైస్కూల్,
ఇల్లందు.

పేరు: ఎ.కృష్ణచైతన్య
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: శ్రీరామ రూరల్ హై స్కూల్
లక్ష్యం: కలెక్టర్ కావడం
హాబీలు: క్రికెట్, షటిల్ ఆడడం
చిరునామా: ఎ.కృష్ణచైతన్య
సన్నాఫ్ :లక్ష్మీశ్వర రెడ్డి,
సత్తెనపల్లి, గుంటూరు.

పేరు: బి.అయ్యప్ప రెడ్డి
చదువు: 9వ తరగతి
వయస్సు: 15 సం॥
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: చెస్, షటిల్ ఆడడం
చిరునామా: బి.అయ్యప్పరెడ్డి
సన్నాఫ్ : వెంకట సుబ్బారెడ్డి, మూడవ వార్డు,
పందివాని పల్లి,
ప్రకాశం.

పేరు: పి.ధ్యాన్‌చంద్
చదువు: 5వ తరగతి
వయస్సు: 10 సం॥
స్కూలు: ఎమ్.పి.పి.ఎస్
లక్ష్యం: కలెక్టర్ కావడం
హాబీలు: పేపర్ చదవడం, కబడ్డీ ఆడడం
చిరునామా: పి.ధ్యాన్‌చంద్
5వ తరగతి, ఎమ్.పి.పి.స్కూల్,
బుడ్డారెడ్డి పల్లి గ్రామం, పి.ఎస్ పల్లి మండలం, ప్రకాశం.

పేరు: డి. ఖాసింవలి
చదువు : 10వ తరగతి
వయస్సు : 15సం॥
లక్ష్యం : ఐపిఎస్ కావడం
హాబీలు : క్రికెట్ ఆడడం, పాటలు పాడడం,
పేపర్ చదవడం
చిరునామా : డి.ఖాసింవలి
సన్నాఫ్ : ఖాసింపీరా,
సుంకేసుల మసీదు దగ్గర, సుంకేసుల, ప్రకాశం.

పేరు: వి.రవీంద్ర నాయుడు
చదువు : 9వ తరగతి
వయస్సు : 14 సం॥
స్కూలు: రవీంద్ర భారతి స్కూల్
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు : చెస్, కంప్యూటర్ గేమ్స్ ఆడడం
చిరునామా : వి.రవీంద్ర నాయుడు
సన్నాఫ్ : రమణ, నక్కవానిపాలెం, విశాఖపట్నం.

పేరు: ఎ.వెంకట రామిరెడ్డి
చదువు : 10వ తరగతి
వయస్సు : 15సం॥
స్కూల్ : విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు : క్రికెట్ ఆడడం,
పుస్తకాలు చదవడం
చిరునామా : ఎ.వెంకట రామిరెడ్డి
విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్, 10వ వార్డు, మీనా మసీదు రోడ్,
మార్కాపురం, ప్రకాశం.

పేరు: బి. విష్ణువర్ధన్ రెడ్డి
చదువు : 8వ తరగతి
వయస్సు : 14 సం॥
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు : క్రికెట్, చెస్ ఆడడం
చిరునామా : బి. విష్ణువర్ధన్ రెడ్డి
సన్నాఫ్ : బి.నారాయణ రెడ్డి,
పందివాని పల్లి, బత్తుల వీధి, పై పాలెం, ప్రకాశం.





వేలు బొమ్మలు

కళాఖండం సృష్టించడానికి కాగితమే అక్కర్లా. కాయం వుంటే చాలు. చేతివేళ్లనే కాన్వాస్‌గా చేసుకుని బొమ్మలు గీసేశారు. ఇంత బుజ్జి వేలిమీద ఎన్నో భావాలు పలికించేశారు. అందుబాటులో ఉన్న వస్తువులనే అలంకరణ సామాగ్రిగా వాడేశారు. అయినా ఇది మ నకు తెలియని విద్య కాదనుకోండి!

బడికెళ్లే వయసులోనే బొటనవేలి మీద
బొమ్మ బొమ్మ గీచిన బుడుగులం కదూ!!